TIMES OF VARTHA (18-05-24)FF_times of varha main (13-2).qxd 5/18/2024 5:52 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్దన్ రెడ్డి

తెలంగాణ | శనివారం, 18 - మే - 2024 | సంపుటి : 16 | సంచిక : 306 | పేజీలు 07 | వెల : 6/-

రాష్ట్ర రాజకీయాలలో ఉత్కంఠ

పొంగులేటి, ఎమ్మెల్యేల కొచ్చిన్ శబరిమలెకు విమాన యాత్ర?

- సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న పొంగులేటి విమాన యాత్ర వీడియోలు
- పార్లమెంట్ ఎన్నికల ఫలితాల అనంతరం
- టీపీసీసీ అధ్యక్ష పదవి కోసం పోటీ పడనున్న కాంగ్రెస్ సీనియర్ నేతలు
- లోకసభ ఎన్నికల ఫలితాలపై పొంగులేటి రాజకీయంపై ప్రజల్లో చర్చ?

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి



అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాలపై అన్ని వర్గాల ప్రజలు, ఔత్సాహికులు కాయ్ రాజా కాయ్ అంటూ బెట్టింగ్‌లు కాస్తున్నారు. పార్టీల చోటు చేసుకుంటున్న స్థితిగతులపై చర్చలు జోరందుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తన 20 మంది సన్నిహిత సహచర ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ పార్టీకి చెందిన మరో ఎమ్మెల్యేలతో గత మూడు రోజుల క్రితం కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్ శబరిమల్కె యాత్రకు ఇండిగో విమానంలో అత్యంత గోప్యంగా బయలుదేరారు. అనుకోకుండా ఈ విషయం సోషల్ మీడియా వీడియో ద్వారా బయటికి పొక్కడంతో రాజకీయ వర్గాలలో పలు రకాలుగా చర్చలు చోటు చేసు కుంటున్నాయి. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల అనంతరం తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ పదవిని భర్తీ చేసేందుకు ఏఐసీసీ నిర్ణయం తీసుకుపోనున్న దృష్ట్యా, తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు ఈ పదవి చేపట్టేందుకు విశ్వ ప్రయత్నాలు నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. లోకసభ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం ఏర్పడనున్నదని భారతీయ జనతా పార్టీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పలు వేదికల ద్వారా బాహాటంగా ప్రజలలో చర్చకు తావిస్తున్న సంగతి తెలిసిందే. ప్రధాన రాజకీయ పార్టీలు పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని, రాష్ట్ర జాతీయ నాయకులతో రోడ్ షోలు, కార్నర్ మీటింగ్ లు నిర్వహించి తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేసిన విషయం తెలిసిందే. అయితే ప్రజల నాడిని అర్థం చేసుకునే స్థితిలో ఆయా పార్టీల నేతలు, క్యాడర్ పసికట్టలేని స్థితిలో కూరుకొనిపోయి వెలుబడే ఫలితాలపై సర్వత్ర ఉత్కంఠ పరిస్థితులు నెలకొనీ ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత సంవత్సరం క్రితం టీపీసీసీ అధ్యక్ష పదవి బాధ్యతలను చేపట్టిన నాటినుండి తన సొంత పార్టీ సీనియర్ నాయకులు పలు విధాలుగా రేవంత్ రెడ్డిని ఇబ్బందులకు గురి చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. అంతేగాక పలు సందర్భాలలో రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ విమర్శనాస్త్రాలను సంధిస్తూ ఇబ్బందులకు గురి చేసిన విషయం పాఠకులకు విదితమే. ఈ పరిస్థితులలో పొంగులేటి ఎమ్మెల్యేలతో విమాన యాత్ర వ్యవహారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరోమారు రేవంత్ రెడ్డిని ఇరుకునపెట్టే అవకాశం మెండుగా కనిపిస్తున్నాయి. అయినప్పటికీ రేవంత్ రెడ్డి తన రాజకీయ చతురతతో ప్రతి సమస్యను తనదైన శైలితో పరిష్కరించుకుంటూ ఏఐసీసీ అధిష్టానాన్ని ఒప్పించుకుంటూ సమర్థవంతుడైన యువ నాయకుడని పేరు తెచ్చుకుంటున్న విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల్లో సైతం తనదైన శైలిలో తనవారిని టికెట్ ఇప్పించుకోవడమే గాక వారిని గెలిపించుకొని రాష్ట్రంలోనే సెన్‌సేషన్ ముఖ్యమంత్రి అని పేరు తెచ్చుకున్న విషయం తెలిసిందే. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రతిపక్ష నాయకులు ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని కూల్చి వేస్తామని బీఆర్ఎస్, భారతీయ జనతా పార్టీ నాయకులు పనిగట్టుకొని టార్గెట్ చేస్తూ భవిష్యత్తులో మరో షిండే రేవంత్ రెడ్డి రూపంలో ఉండబోతున్నాడని తీవ్రంగా విమర్శన ఆస్త్రాలను సంధిస్తూన్న తరుణాన ఆయన రాష్ట్ర నలుమూలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థుల గెలిపించుకునేందుకు చేపట్టిన రోడ్ షోలో, కార్నర్ మీటింగ్‌లతో

తెలంగాణలో యుద్ధం ఇంకా మిగిలే ఉంది : కెసిఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణలో యుద్ధం ఇంకా మిగిలే ఉందని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. రాజకీయ, సామాజిక అంశాల్లో వచ్చిన మార్పులు, రాష్ట్ర ప్రగతి తదితర అంశాలపై తెలంగాణ ఉద్యమకారుడు గోసుల శ్రీనివాస్ యాదవ్ ఎడిటోరియల్ వ్యాసాలతో రూపకల్పన చేసిన 'సన్ ఆఫ్ ద సాయిల్' (భూమి పుత్రుడు) పుస్తకాన్ని కెసిఆర్ శుక్రవారం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలన్నారు. ఉద్యమ శక్తులను మరోసారి పునరేకీకరణ చేసి కార్యక్షేత్రానికి రూపకల్పన చేస్తున్నట్టు చెప్పారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో భావవ్యాప్తితో ఉద్యమం ఉద్భుతమైం దన్నారు. మరోసారి కవులు, కళాకారులు ఏకం కావలసిన అవసరం ఉందన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం తిరోగమన దిశగా తీసుకెళుతోందన్నారు. కర్షకులు, కార్మికులు, నిరుద్యోగులు వివిధ వర్గాలు కాంగ్రెస్ పాలనలో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల తెలంగాణలో ప్రజలకు చిన్న ఇబ్బంది కలగకుండా పాలన చేశామ్నారు. ఈ సందర్భంగా 'సన్ ఆఫ్ సాయిల్' పుస్తక రచయిత గోసుల శ్రీనివాస్ యాదవ్‌ను కెసిఆర్ ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో, తెలంగాణ ప్రగతిని సాధారణ శైలిలో ప్రజలకు అర్థమయ్యేలా వివరించారన్నారు. త్వరలో ఉద్యమ రచయితలతో ఒక సమావేశం పెట్టుకుందామని, రచయితలకు అన్ని విధాలుగా తోడుగా ఉంటానని, రచయితలు ప్రజల పక్షాన ఉండాలని పిలుపునిచ్చారు.

నా బిడ్డను మీకు అప్పగిస్తున్నా

- రాయ్‌బరేలీ ర్యాలీలో సోనియా గాంధీ భావోద్వేగ ప్రకటన

రాయబరేలీ: రాయబరేలీ ప్రజల ప్రేమ కారణంగా తాను ఒంటరిగా ఉన్నాననే భావన ఎప్పుడూ కలగలేదని సోనియాగాంధీ అన్నారు. 'ఈరోజు నా బిడ్డను మీ చేతుల్లో పెడుతున్నా. అతన్ని ఆదరించండి. నన్ను ఎలా ఆదరించారో అలా నా బిడ్డని కూడా గుండెల్లో పెట్టుకోండి. రాహుల్ మీ ఆశలను వమ్ము చేయడు' అంటూ సోనియా భావోద్వేగానికి గురయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలీ తన కుటుంబం లాంటిదని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా తొలిసారి సోనియాగాంధీ రాయబరేలీలో శుక్రవారం నాడు ప్రసంగించారు. సోనియా గాంధీతో పాటు ఆయన కుమారుడు, రాయబరేలీ కాంగ్రెస్ అభ్యర్థి రాహుల్ గాంధీ, కుమార్తె ప్రియాంకగాంధీ కూడా ఈ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోనియా మాట్లాడుతూ రాయబరేలీతో తనకు, తన కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ప్రస్తావించారు. 'చాలా కాలం తర్వాత మీ మధ్యకు రాగలిగినందుకు ఎంతో సంతోషంగా ఉంది. ఎంపీగా మీకు సేవలందించే అవకాశం నాకు కలిగించారు. నా జీవితంలో ఎప్పటికీ దీన్ని మరిచిపోలేను. గత వందేండ్లుగా ఈ గడ్డతో మా కుటుంబ అనుబంధం వేళ్లూనుకుని ఉంది. ఈ అనుబంధం గంగాజలంలా స్వచ్ఛమైనది. అవధ్, రాయబరేలీలో రైతుల ఆందోళనతో ఈ అనుబంధం మొదలైంది' అని సోనియాగాంధీ పేర్కొన్నారు. రాయబరేలీ ప్రజలు, మాజీ ప్రధాని, కీర్తిశేషులు ఇందిరా గాంధీ ద్వారా తాను నేర్చుకున్న పాఠాలే తన పిల్లలైన రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీకి నేర్పానని చెప్పారు. రాయబరేలీ ప్రజలకు ఇందిరా గాంధీ హృదయంలో ప్రత్యేక స్థానం ఉండేదని, ఆమె పనితీరును తాను చాలా దగ్గర నుంచి పరిశీలించానని, ఇక్కడి ప్రజలంటే ఆమెకు ఎనలేని అభిమానం ఉండేదని అన్నారు. రాహుల్ గాంధీ ప్రస్తుతం పోటీ చేస్తున్న రాయబరేలీ నియోజకవర్గానికి సోనియాగాంధీ 2004 నుంచి వరుసగా నాలుగు సార్లు ప్రాతినిధ్యం వహించారు. ఈ సారి ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఆమె రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఐదో విడత ఎన్నికల్లో భాగంగా మే 20న రాయబరేలీలో పోలింగ్ జరుగనుంది.

వచ్చెనెల పిఎం కిసాన్ నిధులు విడుదల

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద జూన్‌లో నిధుల విడుదలకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం 'ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి' అనే పథకాన్ని తీసుకొచ్చింది. 2019 ఫిబ్రవరిలో ఈ పథకాన్ని అమలులోకి తీసుకొచ్చింది. ఈ స్కీమ్ ద్వారా రైతులకు పంట సాయంగా ఎకరానికి ఏటా 6 వేల రూపాయలు అందిస్తోంది. ఈ 6 వేల రూపాయలను సంవత్సరానికి మూడు విడతలుగా రెండు వేల రూపాయల చొప్పున నేరుగా రైతుల అకౌంట్స్‌లో జమ చేస్తూ వస్తోంది. ఏప్రిల్- జులై తొలి విడతగా, ఆగస్టు- నవంబర్ రెండో విడతగా, డిసెంబర్-మార్చి మూడో విడతగా2 వేల చొప్పున కేంద్రం ఈ ఆర్థిక సాయం అందిస్తోంది.కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు పీఎం కిసాన్ పథకం ద్వారా 16 సార్లు నిధులు రిలీజ్ చేసింది. ఫిబ్రవరి 28న మహారాష్ట్రలోని యావత్మాల్ జిల్లా నుంచి ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధుల్ని విడుదల చేశారు. ఈ పథకం ద్వారా మొత్తం 9 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇప్పుడు 17వ విడత నిధులు విడుదల కావాల్సి ఉంది. ఇవి ఎప్పుడు అకౌంట్లలో జమ అవుతాయా అని రైతులు ఎదురు చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ అధికారుల సమాచారం ప్రకారం.. పీఎం కిసాన్ 17వ విడత డబ్బులు జూన్

మిగతా 7లో..

అన్ని జిల్లాల్లో ఫుడ్ ప్రాసెసింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మార్కెట్ నుంచి అంతర్జాతీయంగా ఎగుమతులు జరిపే విధంగా చర్యలు చేపట్టనున్నామని మంత్రి తుమ్మల వెల్లడించారు. ఈ మేరకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మార్కెటింగ్, జౌళి, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లపై శుక్రవారం అధికారులతో మంత్రి సమీక్షించారు.ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునీకరించేందుకు చర్యలు చేపట్టే విధంగా అధికారులకు ఆదేశాలిచ్చారు. రాష్ట్రంలో మార్కెటింగ్, గిడ్డంగుల సంస్థ గోదాములపై సౌరశక్తి ప్యానెల్స్ ఏర్పాటు దిశగా చర్యలు తీ ప్రకటించారు. రాష్ట్రంలో తరచూ సంభవిస్తున్న అకాల వర్షాల నేపథ్యంలో రైతు పంట నష్టపోకుండా ప్రతి జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రైతులకు న్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా తగి న చర్యలు తీసుకోవాలన్నారు.'తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంఘం - టెస్కో ద్వారా రాష్ట్రంలో 'శానిటరీ నాప్ కిన్' తయారీ యూనిట్లు ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. బుగ్గపాడు మెగా టెక్స్‌టైల్ పార్కు ప్రారంభోత్సవం దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించామన్నారు.- ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రాలు ఏర్పా టు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే దృష్టి సారించిందన్నారు. తద్వారా వచ్చే ఉపాధి అవకాశాలపైనా ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని, ఇదే అంశంపై అధికారులతో చర్చించామని, ఆహార శుద్ధి ఏర్పాట్లుపై దృష్టి సారించామని మంత్రి పేర్కొన్నారు. సమీక్షలో పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్‌రంజన్, టీఎస్ఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, జౌళి శాఖ సంచాలకులు అలుగు వర్షిణి, ఉద్యాన శాఖ సంచాలకులు అశోక్ రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు జి.లక్ష్మీబాయి పాల్గొన్నారు. నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. 'తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంఘం -టెస్కో సంస్థ ద్వారా రాష్ట్రంలో 'శానిటరీ నాప్ కిన్' తయారీ యూనిట్లు ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. బుగ్గపాడు మెగా టెక్స్‌టైల్ పార్కులో వచ్చే నెలలో పరిశ్రమల ప్రారంభోత్సవం దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని

మిగతా 7లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 18-05-2024

పౌరస్వేచ్ఛను కాలరాస్తున్న చట్టం...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

విమర్శించడం, విభేదించడం ప్రజాస్వామ్య వ్యవస్థ మౌలిక లక్షణాలు. రాజ్యాంగబద్ధమైన పత్రికాస్వేచ్ఛకవి నిలువెత్తు ప్రతీకలు. విమర్శనాత్మక పాత్రికేయానికి విశేష ప్రాధాన్యమిచ్చే వార్తావేదికగా పేరుతెచ్చుకున్న 'న్యూస్‌క్లిక్'– కర్కోటక 'ఉపా' (చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక శాసనం) కారణంగా మళ్ళీ పతాక శీర్షికలకు ఎక్కింది. వ్యవస్థాపక సంపాదకులు ప్రబీర్ పురకాయస్థ సారథ్యంలో ఆ ఆన్‌లైన్ వార్తా పోర్టల్ గతంలో వివాదాస్పద సాగు చట్టాలపై రైతుల నిరసనలకు సంబంధించి పలు కథనాలు ప్రచురించింది. అధికార శ్రేణులకు మింగుడుపడని మరెన్నో అంశాల్నీ అది వెలుగులోకి తెచ్చింది. దిల్లీ ప్రత్యేక పోలీస్ విభాగం గడచిన అక్టోబరు నెల మొదట్లో తెల్లవారుజామున 'న్యూస్‌క్లిక్' కార్యాలయంపైన, పాత్రికేయుల ఇళ్లలో సోదాలు చేపట్టింది. ఎందుకు ఏమిటి అన్న ప్రశ్నలకు బదులివ్వకుండానే ప్రబీర్‌ను అరెస్టు చేసి, పోర్టల్ కార్యాలయానికి బీగాలు బిగించారు. అనేక ఎలెక్ట్రానిక్ ఉపకరణాల్నీ స్వాధీనం చేసుకున్నారు. చైనా నుంచి ఆ పోర్టల్‌కు విదేశీ నిధులు అందుతున్నాయంటూ 'ఉపా'కింద బనాయించిన కేసులో సరైన ఆధారాలు చూపించలేక పోయారని తాజాగా పోలీసులకు సుప్రీంకోర్టు గట్టిగా అక్షింతలు వేసింది. అరెస్ట్ చెల్లదని తీర్పిచ్చింది. రిమాండ్ కాపీని అందించకపోవడం అప్పీలుదారుగా పురకాయస్థ హక్కుల్ని హరించడమేననీ సర్వోన్నత న్యాయస్థానం స్పష్టీకరించింది. అరెస్టుకు కారణాలేమిటో పోలీసులు రాతపూర్వకంగా నిందితులకు తెలపాల్సిందేనని లోగడ పంకజ్ బన్సాల్ కేసులో సుప్రీంకోర్టు గిరిగీసింది. ఇప్పుడు ప్రబీర్ కేసుకూ అది వర్తిస్తుందన్న ధర్మాసనం, సహజ న్యాయసూత్రాల ఉల్లంఘనపైనా నిప్పులు కక్కింది. దేశంలో పత్రికా స్వేచ్ఛకు తల్లివేరు వంటి పౌరుల భావప్రకటనా స్వేచ్ఛకు గొడుగు పట్టిన విశిష్ట తీర్పిది!'ఎవరినైనా సులువుగా చెరసాలలో బంధించే సంపూర్ణాధికారాన్ని ప్రభుత్వానికి దఖలుపరచాల్సిన అవసరం లేదు3 – ఫుల్ స్టాప్ రాజ్యాంగ నిర్ణయ సభ చర్చల సందర్భంగా డాక్టర్ అంబేడ్కర్ నిర్దేశించిన పథమది. దురదృష్టవశాత్తు, నిరంకుశాధికారం చలాయించడానికి వీలు కల్పించే 'ఉపా' దేశంలో సుమారు అయిదున్నర దశాబ్దాలుగా కొనసాగుతోంది. కశ్మీరీ ఉగ్రవాదులన్న ఆరోపణలపై 1996లో 'ఉపా'కింద అరెస్టయిన మహమ్మద్ అలీభట్, లతీఫ్ అహ్మద్ వజా, మీర్జా నిస్సార్ హుసేన్ 23 ఏళ్లు జైలులో గడిపాక నిర్దోషులుగా విడుదలయ్యారు. 'ఉపా' చీకటి చరిత్రలో అటువంటి ఉదంతాలెన్నో లెక్కేలేదు. మతకల్లోలాలపై ఆందోళన వ్యక్తపరచిన న్యాయవాదులు, పాత్రికేయులు తదితరులపై ఆమధ్య త్రిపుర పోలీసులు 'ఉపా' కేసులు రుద్దారు. రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలనుంచి ప్రజానీకం దృష్టి మరల్చేదిగా ఆ నిర్బంధకాండను అప్పట్లో 'ఎడిటర్స్ గిల్డ్' తూర్పారపట్టింది. 'ఉపా' చెరనుంచి కేరళ పాత్రికేయుడు సిద్దిక్ కప్పన్‌కు విముక్తి ప్రసాదిస్తూ– 'న్యాయం కోసం గళమెత్తడమూ నేరమేనా?' అని సుప్రీంకోర్టు సూటిగా నిగ్గదీసింది. 2014 నుంచి ఏడేళ్లలో 10,552 మందిపై 'ఉపా' కేసులు నమోదైతే, నేరాభియోగాలు రుజువైంది 253 మందిపైనేనంటే– కర్కశ చట్టం ఎంత దారుణంగా దుర్వినియోగమవుతోందో వేరే దృష్టాంతాలు అక్కరలేదు. ఏడాది క్రితం మలయాళ వార్తాఛానల్ 'మీడియా ఒన్' కేసులో– తగిన ఆధారాలేమీ లేకుండా జాతీయ భద్రత ముసుగులో ప్రజాహక్కుల్ని ఎవరూ కాలరాయలేరని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. జీవించేహక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ– ఉల్లంఘించరాని ప్రాథమిక హక్కుల్లో అంతర్భాగాలు. ఆ స్ఫూర్తే వట్టిపోతే నియంతృత్వానికి కోరలు మొలుస్తాయి, జనజీవనం దుర్భర దుఃఖభాజనమవుతుంది. అందుకు అవకాశం కల్పిస్తున్న 'ఉపా'ను వదిలించుకోవడం– ప్రజాస్వామ్య మనుగడకే ప్రాణావసరం!

బారాస పార్టీ సభ్యత్వ భీమా చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేత

మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ప్రమాధవశాత్తు మరణించిన బారాస పార్టీ కార్యకర్తలకు సంబంధించిన పార్టీ సభ్యత్వ బీమా చెక్కులను శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు అందజేసిన మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి , బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి .బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామానికి చెందిన జక్కా లక్ష్మణ్ చెక్కును భార్య జక్క కాశవ్వకు, పోతంగల్ మండలం హంగర్గ ఫారం కు చెందిన కాంబ్లె దిలీప్ కుమార్ కు చెందిన చెక్కును భార్య సమతా భాయికి, వర్ని మండలం హమ్నాపూర్ గ్రామానికి చెందిన సట్ట గంగమణి కి చెందిన చెక్కును ఆమె తల్లి సట్ట శివవ్వకుఅందించారు.బాన్సువాడ పట్టణంలోని పోచారం నివాసంలో జరిగి ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అటెండర్ ను ఏర్పాటు చేసిన పాఠశాల పూర్వ విద్యార్థి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం నెమలి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో అటెండర్ లేక ఇబ్బంది నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న ఆ పాఠశాల పూర్వ విద్యార్థి సినీ నిర్మాత కానూరి శ్రీనివాస్ రావు పాఠశాలలో అటెండర్ ను ఏర్పాటు చేశారు. తన సొంత ఖర్చులతో అటెండర్ కు డబ్బులు చెల్లించి పాఠశాలలో అటెండర్ సౌకర్యం కల్పించారు. చిన్నప్పుడు చదువుకున్న పాఠశాల పట్ల తాను చూపిన అభిమానాన్ని పలువురు అభినందించారు. ప్రతి ఒక్కరు జీవిస్తాం లో ఉన్నత స్థాయిలో స్థిరపడంకా తాను చదువుకున్న పాఠశాలకు, గ్రామానికి, సేవ చేయాలనే తపన ఉండాలని ఆయన ఆదర్శంగా నిరూపించాడు.

పక్కడుభందిగా అడ్వాన్స్, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

ఈనెల 24 నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయవలసినదిగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు మాట్లాడుతూ అత్యంత జాగరూకతతో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని, ఏ చిన్న పొరపాటు జరిగినా విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని అన్నారు.పరీక్షలు సజావుగా,ప్రశాంత వాతావరణంలో జరిగేలా అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు.విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రం లోకి చేరుకోవాలని, ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ పై సమీక్షిస్తూ, మే 24 నుండి జూన్ 3 వరకు జరుగుతాయని,ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరిక్షలకు జిల్లాలో 6,110 మంది విద్యార్థులు హాజర వుతున్నారని,ఇందులో మొదటి సంవత్సరంలో 3,812 మంది విద్యార్థులు,రెండవ సంవత్సరంలో 2,298 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని అన్నారు.. ఇందుకోసం 22 కేంద్రాలు ఏర్పాటు చేస్తూ ప్రతి కేంద్రంలో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని,22 చీఫ్ సూపరింటెండెంట్లు. 22 శాఖాధికారులతో పాటు ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, 4 సిట్టింగ్ స్క్వాడ్, 4 కస్టడీయన్ టీములు ఏర్పాటు చేశామని వీరు పరీక్షల నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని అన్నారు.ప్రశ్న పత్రాల స్టోరేజికి 13 పాయింట్లు ఏర్పాటు చేశామని తెలిపారు.పరీక్షలు పకడ్బందీగా నిర్వహించుటకు పోలీస్ శాఖ ప్రశ్న ప్రత్రాల స్టోరేజి, తరలింపు లో, పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షా సమయంలో జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని, వైద్య అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేయాలని, విద్యుత్ లో అంతరాయ కలుగకుండా చూడాలని విద్యుత్ శాఖాధికారులను ఆదేశించారు. పోస్టల్ శాఖ వారు జవాబు పత్రాలను సరిగా రిసీవ్ చేసుకోనీ స్పీడ్ పోస్ట్ ద్వారా పంపాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో మంచినీరు,ఫాన్స్, టాయిలెట్స్ ఏర్పాట్లు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ గాడ్జెస్ వంటివి తీసుకు రాకుండా తనిఖీ చేసి సమీపంలోని కలెక్టింగ్ పాయింట్ లో డిపాజిట్ చేయాలనీ,తమ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని ఇంటర్మీడియట్ అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో డీఎస్పీ డా: రాజేష్ ఆర్.టి.సి మేనేజర్ సుధా, విద్యుత్,పోస్టల్ , తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

బడులు ప్రారంభం అయ్యే నాటికి పనులన్నీ పూర్తి కావాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతికుమారి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

రాష్ట్ర వ్యాప్తంగా గల ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను వేగవంతం చేయాలని, బడులు పునః ప్రారంభం అయ్యే నాటికి పనులన్నీ పూర్తి కావాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి కలెక్టర్లకు సూచించారు. కొత్త విద్యా సంవత్సరంలో బడులు తెరుచుకునేందుకు మరో 20 రోజుల వ్యవధి మాత్రమే మిగిలి ఉన్నందున యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి గడువులోపు పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని హితవు పలికారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్న పనులతో పాటు, ధరణి దరఖాస్తులు, ప్రజావాణి అర్జీలు, ధాన్యం కొనుగోళ్లు, సీఎంఆర్ లక్ష్య సాధన అంశాలపై శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సీఎస్ సమీక్ష నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రక్రియను రాష్ట్రంలో శాంతియుత వాతావరణంలో, సజావుగా నిర్వహించడం పట్ల అన్ని జిల్లాల కలెక్టర్లను సీ.ఎస్ ముందుగా అభినందించారు. కాగా, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో సగానికి పైగా జిల్లాలు దాదాపు 90 శాతం వరకు పనులను గ్రౌండింగ్ చేశాయని, మిగతా జిల్లాలు కూడా అన్ని పనులు గ్రౌండింగ్ అయ్యేలా చూడాలన్నారు. వివిధ దశల్లో కొనసాగుతున్న పనులను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ, త్వరితగతిన పూర్తయ్యేలా చొరవ చూపాలని, అదే సమయంలో పనులు నాణ్యతతో జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ముఖ్యంగా బాలికలు ఉండే ప్రతి బడిలో తప్పనిసరిగా టాయిలెట్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మన ఊరు – మన బడి కింద ఇప్పటికే చేపట్టి వివిధ దశల్లో ఉన్న పనులను సైతం పూర్తి చేయించాలన్నారు. విద్యార్థులకు పాఠశాలల పునఃప్రారంభం సమయానికే స్కూల్ యూనిఫారంలు, పాఠ్య పుస్తకాలు అందించేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఇప్పటికే అన్ని జిల్లాలకు యూనిఫామ్ క్లాత్ ను సరఫరా చేయడం జరిగిందని, ఎక్కువ సంఖ్యంలో మహిళా సంఘాలకు వర్క్ ఆర్డర్ ఇచ్చి, సకాలంలో వారు విద్యార్థుల సంఖ్యకు సరిపడా పూర్తిస్థాయిలో స్కూల్ యూనిఫామ్ లు తయారు చేసి ఇచ్చేలా చూడాలన్నారు. ఇదిలా ఉండగా, ధరణి పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సీ.ఎస్ సూచించారు. ఆర్డీఓలు, తహశీల్దార్లతో సమీక్ష ఏర్పాటు చేసుకుని, వివిధ మాడ్యూల్స్ కింద వచ్చిన దరఖాస్తులను ఈ నెలాఖరు లోగా వందకు వంద శాతం పరిష్కరించాలని అన్నారు. అలాగే, రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను సంబంధిత జిల్లాలకు పంపించడం జరుగుతోందని, వాటిని వెంటదివెంట పరిష్కరించాలన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రక్రియ దృష్ట్యా తాత్కాలికంగా ప్రజావాణిని నిలిపివేయడం జరిగిందని, ఎన్నికల కోడ్ ముగిసిన మీదట యథావిధిగా కొనసాగుతుందని సీ.ఎస్ స్పష్టం చేశారు.ప్రజావాణి తిరిగి ప్రారంభించే లోపు పెండింగ్ అర్జీలను పరిష్కరిస్తూ,దరఖాస్తుదారులకు లిఖిత పూర్వకంగా తెలియజేయాలని సూచించారు.కాగా, కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం సేకరణను వేగవంతం చేస్తూ, వెంటదివెంట నిల్వలను రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు.అదేసమయంలో మిల్లులు పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు మిల్లింగ్ జరిపేలా పర్యవేక్షణ చేస్తూ, సీఎంఆర్ లక్ష్య సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ విషయమై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పందిస్తూ, ఈ దిశగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని సీ.ఎస్ దృష్టికి తెచ్చారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్,ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్,డీఆర్డీఓ సాయాగౌడ్,డీఎస్ఓ చంద్రప్రకాష్, సివిల్ సప్లైస్ డీ.ఎం జగదీశ్,డీఈఓ దురా ప్రసాద్, డీసీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శికం భూమిని కాపాడాలని ఎంఆర్ ఓ కు వినతిపత్రం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

శికం భూమిని కాపాడాలని మాక్లూర్ ఎం ఆర్ ఓ కు,మాక్లూర్ మండల చిన్నపూర్ విడిసి శుక్రవారం వినతి పత్రం అందించింది. చిన్నపూర్ తిర్మాన్ చెరువుకు సంబంధించిన సర్వే నంబర్ 438/ఊ లో రెండెకరాలు అసైన్డ్/డి పారం పట్టా భూమి 439 సర్వేలో 1.33 గుంటల భూమి యున్నది. మామిడిపల్లి గ్రామానికి చెందిన పద్మశాలి దత్తద్రి, ప్రణీత్, లు అక్రమంగా పట్టా చేసుకున్నారని గ్రామస్తులు పత్రికముకంగ తెలిపారు. కొన్ని సంవత్సరాలక్రితం, మామిడిపల్లి వి ఆర్ ఓ బాలగౌడ్, అక్రమంగా పట్టాచేసి ఇచ్చారని, చిన్నపూర్ గ్రామస్తులు, వీడిసి తో కలిసి వ్రాతపూర్వకముగా, మాక్లూర్ ఎం ఆర్ ఓ షబ్బీర్ కు వినతిపత్రం అందించారు. మా గ్రామస్తులుకాని, గ్రామ పెద్దలు అమ్మినట్లు గాని ఎలాంటి ఆదారాలు లేవని, కనుక 439 ఊ, 439 నంబరుగల సర్వేనంబరు భూమి చేరువుకు దంబందించినది కనుక,ఈ పట్టాలను రద్దు చేసి, చెరువు భూమిని కాపాడాలనికోరారు. ఈ బూమని కబ్జాదారుల నుండి కాపాడాలని, మండల కార్యాలయము ముందు నిజామాబాద్ నందిపేట్ వెళ్లె రోడ్డుపై రస్తరోకో నిర్వహించారు. ఎం ఆర్ ఓ అక్కడికి వచ్చి, ఈ భూమి స్పాట్ కు వచ్చి పరిలించి, తదుపరి చర్యలు చెపడుతమని అన్నారు. కార్యక్రమములో ఆర్ ఐ షఫీ, చిన్నాపూర్ గ్రామ అభివృద్ధి కమిటి అధ్యక్షులు శ్రీరామగోని బిక్షపతి గౌడ్, విడిసి కమిటి సభ్యులు, మాక్లూర్ మండల ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు, ఎంపీటీసీ, మంతెన సత్యనారాయణ. వినోద్ పుప్పాల చిన్న, సక్కరి చింటూ, హాబీబ్, బండెల నిశాంత్, రిషి, సుమన్, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ గల వారిని తెలంగాణ యూనివర్సిటీకి వైస్ ఛాన్సర్‌గా నియమించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని డిచ్పల్లి లో గల తెలంగాణ విశ్వవిద్యాలయానికి నిజాయితీగల వారిని వైస్ ఛాన్సర్ గా నియమించాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ తే.యూ పి.డి.ఎస్.యూ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ బాయ్స్ హాస్టల్ వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాజేశ్వర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు అన్ని యూనివర్సిటీలను భ్రష్టు పట్టించారని, గత సీఎం విశ్వవిద్యాలయలను పట్టించుకోకుండా విధ్వంసం చేశారనీ,యూనివర్సిటీలను రక్షించాల్సిన బాధ్యత అధిక నిధులు కేటాయించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వాన్నిదే అని, గతంలో యూనివర్సిటీలను ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తెలంగాణ యూనివర్సిటీకి వంద కోట్లు కేటాయించి అభివృద్ధి కి పాటుపడాలని, నీతిమంతులను తీసుకురావాలని, ర్ణయాలను ఎప్పటికప్పుడు అమలు చేసే వారిని విసి, రిజిస్టర్ లుగా నియమించాలని అన్నారు. గతంలో పాలకమండలి చేసిన నిర్ణయాలను అమలు చేయలేదని, అవినీతి వీసి దొరికినా యూనివర్సిటీని ప్రక్షాళన చేయలేదని అన్నారు. యూనివర్సిటీల మీద ప్రభుత్వం చిత్తశుద్ధి చూపాలని, యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ పైన పట్టు, పరిశోధనల మీద నైపుణ్యత, నిజాయితీగలవారిని వైస్ ఛాన్సర్ గా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తే.యూ పి.డి. ఎస్.యూ నాయకులు రవీందర్, వంశీ, గోపి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 18-05-2024

రాజకీయ దురుద్దేశంతోనే ఎమ్మెల్సీ కవితపై కేసు

కవిత ధైర్యంగా ఉన్నారు, ఫాసిస్టు విధానాలపై పోరాటం కొనసాగిద్దామన్నారు

ఢిల్లీ లిక్కర్ కేసులో పీఎంఎల్ఏ వర్తించబోదు

పాలసీ అమల్లో పాల్గొన్న వారంతా నేరస్తులే అయితే కేంద్రం కూడా నేరం చేసినట్లే

మూడు రైతు నల్ల చట్టాలు ఎవరి ప్రయోజనం కోసం తెచ్చి ఉపసంహరించుకున్నారు..?

అవి తెచ్చినందుకు మోదీని కూడా అరెస్టు చేయాలి కదా...?

ఇలాంటి కేసులకు అదిరేది బెదిరేది లేదు

బీఆర్ఎస్ పార్టీని బెదిరించాలనుకుంటే అది బిజెపి భ్రమనే అవుతుంది

ఎమ్మెల్సీ కవితతో ములాఖాత్ అనంతరం బిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బాల్క సుమన్ వ్యాఖ్యలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కేవలం రాజకీయ దురుద్దేశంతోనే ఎమ్మెల్సీ కవితపై కేసు పెట్టారని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. న్యాయవాదికి నోటీసులు ఇవ్వకుండానే జైలులోఉన్న కవితను సీబీఐ అరెస్టు చేసిందంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు.రౌజ్ అవెన్యూ కోర్టులో బెయిల్ పై విచారణ జరుగుతుండగానే రాత్రికి రాత్రికి జడ్జిని మార్చారంటే ఏ విధంగా వేధించాలని ప్రయత్నిస్తున్నారో ప్రజలు ఆలోచించాలన్నారు.శుక్రవారం ఢిల్లీలోని తిహార్ లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ములాఖత్ అయ్యారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.ఏ రాష్ట్రమైన,దేశమైన ఆదాయాన్ని పెంచుకోవడానకి రకరకాల పాలసీలు చేస్తుంటాయని, ఆ క్రమంలో ఆదాయం పెంచుకోవడం కోసం ఢిల్లీ ప్రభుత్వం లిక్కర్ పాలసీ తీసుకొచ్చిందని,ఆ పాలసీల అమలులో పాల్గొన్న ప్రతి ఒక్కరు నేరస్తులవుతే కేంద్ర ప్రభుత్వం కూడా నేరం చేసినట్లు అవుతుంది కదా అని అడిగారు. కేంద్రం రైతులకు సంబంధించి మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చిందని, ఆరు నెలల తర్వాత ఉపసంహరించుకున్నారని,మరి ప్రధాని నరేంద్ర మోదీ ఎవరి ప్రయోజనాల కోసం ఆ చట్టాలను తీసుకొచ్చారు..? మోదీని అరెస్టు చేయాలి కదా ? అని ప్రశ్నించారు. నిర్దోషిగా నిందితులే నిరూపించుకోవాలని, అంత వరకు జైలులో పెట్టవచ్చన్న పీఎంఎల్ఏ చట్టంలో సెక్షన్ 50లో ఉన్న చిన్న నిబంధను అడ్డంపెట్టుకొని రాజకీయ ప్రత్యర్థులను గొంతు నొక్కే ప్రయత్నం బీజేపీ ప్రభుత్వం చేస్తున్నదని విమర్శించారు. టెర్రరిస్టులకు ఆర్థిక వనరులు చేరడం, డ్రగ్స్ రవాణాకు నిధుల వినయోగం, దేశ ఆర్థిక వ్యవస్థకు విఘాతం కలించే చర్యలకు పీఎంఎల్ఏ చట్టం వర్తిస్తుందని అన్నారు.ఈ కేసులో ఎక్కడా డబ్బు దొరకలేదని గుర్తు చేశారు.దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తున్న రూ. 100 కోట్లు ఎక్కడ అని అడిగారు. డబ్బు స్వాధీనం చేసుకోకుండా వ్యక్తిని ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. అలాంటప్పుడు కేసుకు పీఎంఎల్ఏ ఎలా వర్తిస్తుందని ప్రశ్నించారు.అంచం డిమాండ్ చేసినట్లు కూడా ఈ కేసులో లేనప్పుడు అవినీతి నిరోధక చట్టం ఎలా వర్తింపజేశారని అడిగారు.సహనిందుల నుంచి,అప్రూవర్ల నుంచి బలవంతంగా వాంగ్మూలాలను తీసుకొని కవితను నింది తులుగా చేశారని అన్నారు.అన్ని వ్యవస్థలను తన నియంత్రణలో ఉంచుకొని ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని అన్నారు. కేసులో ఇతరులను ఇరికివ్వడానికి వాళ్ల పేర్లను చెప్పాలని,వీళ్ల పేర్లను చెప్పాలని దర్యాప్తు సంస్థలు ఒత్తిడి చేసినట్లు కవిత తమకు చెప్పారని వెల్లడించారు.అస్సాం ముఖ్య మంత్రి హేమంత్ బిశ్వా శర్మ, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్,ఛగన్ భుజబల్, ప్రఫుల్ పటేల్ వంటి వారిపై ఉన్న కేసులు ఎందుకు ముందుకు సాగలేదని ప్రశ్నించారు.బీజేపీలో చేరిన వారి కేసులు ముందుకు సాగబోవడం లేదని,బీజేపీ అడుగులకు మడుగులు ఒత్తని వారో వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం కోర్టులను కూడా భయపెట్టిస్తున్నదని ఆరోపణ చేశారు. కెసిఆర్ ను,బీఆర్ఎస్ నాయకులను బెదిరించడం అనేది బిజెపి భ్రమనే.బాల్క సుమన్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ... కేసీఆర్ ను, బీఆర్ఎస్ పార్టీ నాయకులను ఇలాంటి కేసులతో బెదిరిస్తారనుకుంటే అది బీజేపీ భ్రమనే అవుతుందని స్పష్టం చేశారు. కవిత ధైర్యంగా ఉన్నారని, ఇలాంటి కేసులను అదిరేది, బెదిరేది లేదని తేల్చిచెప్పారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై,ఫాసిస్టు విధానాలపై ఇంకా గట్టిగా పోరాడుదామని కవిత గారు అన్నారని వెల్లడించారు. న్యాయపరంగా కేసులను ఎదర్కొంటామని ప్రకటించారు. తమకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని,బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించామని,తప్పకుండా న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు.దేశంలో ఫాసిస్టు, దుర్మార్గమైన ప్రభుత్వం ఉందని,దళితులు,రైతులు,బలహీన వర్గాలు, మైనారిటీలు,మహిళల సంక్షేమం,అభివృద్ధి గురించి మాట్లాడని బీజేపీ పార్టీ ప్రతిపక్ష నాయకులపై సీబీఐ, ఈడీ దాడులతో భయపెట్టి లొంగదీసుకొన నయా నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ దెబ్బతింటుందని,ఈ ఎన్నికల్లో బీజేపికి 200-220 సీట్లకు మించబోదని, రాబోయేది సంకీర్ణ యుగమని అన్నారు. ప్రతి పక్ష పార్టీల గొంతులు నొక్కి, కేసులు పెట్టి రాజకీయంగా తమకు అనుకూలంగా మలుచుకోవాలని బీజేపీ భావించిందని, అదే వాళ్లకు నష్టం జగరబోతుందని అన్నారు. కేసులను ఎదర్కొంటూ, ఎంతటి నిర్భందాన్ని అయినా భరిస్తూ బీఆర్ఎస్ పార్టీ ప్రజల కోసం నిబలడుతుందని తెలిపారు.

మానవజన్మను అర్థాంతరంగా ముగించకుండా, జీవిత సాఫల్యం కోసం కడదాకా ప్రయత్నించాలి

అప్పుడే మనిషి రాకపోకలకు అర్థం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జీవితం ఒక రైలు ప్రయాణం వంటిదని వర్ణిస్తుంటారు కవులు. రైలు ప్రయాణంలో రాకపోకలే ఉంటాయి. ప్రయాణాన్ని ప్రారంభించే చోటును పుట్టుక అనీ, గమ్యస్థానాన్ని చేరే చోటును ముగింపు అనీ అందరూ వ్యవహరిస్తుంటారు. రైలు ప్రయాణ కాలం పరిమితం. గంటలలో ముగిసే ప్రయాణాలు, ఒకటి రెండు రోజులు సాగే ప్రయాణాలే సాధారణంగా కనపడుతుంటాయి. మానవ జీవిత ప్రయాణం సుదీర్ఘంగా సాగుతుంది. 'శతమానం భవతి' అన్నట్లుగా నూరేళ్లు సాగే ఈ ప్రయాణం తల్లి గర్భంలో ప్రవేశించడంతో ప్రారంభం అవుతుంది. అంటే తల్లి గర్భమే మానవ జీవితానికి ప్రవేశద్వారం. తల్లి గర్భం నుంచి నేల తల్లి ఒడిలో పవళించే రోజు మనిషి పుట్టిన రోజు. తల్లి కడుపులో ఉన్నంతకాలం అవ్యక్తంగా ఉన్న జీవి పుట్టిన తరవాత క్రమంగా వ్యక్త ప్రపంచంలోకి చేరుకొని, వివిధ దశలుగా ఎదుగుతుంది. తొలుత పసిగుడ్డుగా కనిపించిన మనిషి శరీర సంవర్ధనంతో పెరిగి పెద్దవాడవుతాడు. 'ఆ పసికందేనా ఇతడు?' అని ఆశ్చర్యపడేంతగా స్వరూప, స్వభావాలు మారిపోతాయి. బాల, కౌమార, యౌవన, వార్ధక్యాలు కాలానుగుణంగా మారిపోతూ, జీవితం పరిణామశీలం అనే సత్యం స్పష్టమవుతుంది. కాలానుగుణంగా ఒక్కొక్క దశను దాటుకొంటూ, జీవితం చరమాంకంలోకి ప్రవేశించి, జీవిత పరమార్థాన్ని తెలియజేస్తుంది.పుట్టకముందు మానవుడి ఉనికి ఏమిటో తెలియదు. మరణానంతరం ఏమవుతుందో అర్థంకాదు. కనుక బతికినకాలమే మనిషికి ప్రత్యక్షానుభవాన్ని అందజేస్తుంది. అందుకే తత్త్వవేత్తలు గతం మృతం అని, భవిష్యత్తు అనూహ్యం అని, వర్తమానమే సత్యమని అంటారు.మనిషి ఇలా భూమిపైకి రావడం ఎందుకు, తిరిగి పోవడం ఎందుకు అనే ప్రశ్న ఉదయిస్తుంది. పురాణేతిహాసాల కథనం ప్రకారం ప్రతి మనిషి పుట్టుక వెనక ఏదో ఒక పరమార్థం ఉండి తీరుతుందని, అది మనిషిని పుట్టించిన బ్రహ్మదేవుడికే తెలుస్తుందని అంటారు. సకల ప్రాణుల సృష్టికర్త బ్రహ్మదేవుడే కనుక, ఆయన ప్రతి ప్రాణినీ ఏదో ఒక ప్రయోజనాన్ని ఆశించి సృష్టిస్తాడని అంటారు. ప్రాణులను సృష్టించడం వరకే బ్రహ్మదేవుడి కర్తవ్యం. ఆ తరవాఆయా ప్రాణులు తమ తమ ప్రవర్తనల ద్వారా జీవితాన్ని సార్థకం చేసుకొంటాయని, వాటి మంచి చెడులకు బ్రహ్మదేవుడు బాధ్యుడు కాడని వేదాంతుల మాట. పుట్టిన ప్రతి ప్రాణికీ ప్రపంచంలో బతకడానికి అన్ని వనరులూ సహజంగానే పుష్కలంగా ఉన్నాయి. వాటిని ఎంత వరకు వినియోగించుకోవాలో, వాటిని కలుషితం చేయకుండా ఎలా కాపాడుకోవాలో, తెలుసుకోవలసిన బాధ్యత మనుషులదే. ఈ ప్రపంచం అంతా భగవంతుడి సంపద. దాన్ని అవసరమైనంత వరకే వాడుకొని, మిగిలిన సంపదను ఇతర ప్రాణుల కోసం వదిలేయాలని ఈశావాస్యోపనిషత్తు చెబుతోంది. కానీ మనిషి ఈ ఉపదేశాన్ని పెడచెవిన పెట్టి దుర్వినియోగం చేస్తూ, తానూ భ్రష్టుడై, ఇతరులకు కష్టనష్టాలను కలిగిస్తూ పాపాలను మూటగట్టుకుంటున్నాడు.చివరికి నూరేళ్ల దాకా బతికినా, ఏదో ఒక రోజు మృత్యువు నుంచి పిలుపు వస్తుంది. మృత్యువుకు కనికరం ఉండదు. ఏ పక్షపాతమూ ఉండదు. కాలం మూడిన వెంటనే తన పని తాను చేసుకొని పోతుంది. మనిషి జీవితంలో పుట్టుక ఎంత సహజమో, మరణం కూడా అంతే సహజం. 'మరణం అనేది మనిషికి సహజమైన విషయం. మనిషి సుదీర్ఘకాలం బతికి ఉన్నాడంటేనే ఆశ్చర్యంకానీ, మరణించాడనేది ఆశ్చర్యం కాదు' అని కాళిదాస మహాకవి రఘువంశంలో అంటాడు.రాకపోకలు' అనే మాట ప్రయాణాల విషయంలో ఎంత సహజమో, మానవ జీవిత ప్రయాణాల విషయంలోనూ అంతే సహజం. మనిషి తాను ఈ భూమిపైకి ఎందుకు వచ్చానని ఆత్మావలోకనం చేసుకోవాలి. అమూల్యమైన మానవ జన్మను అర్థాంతరంగా ముగించకుండా, జీవిత సాఫల్యం కోసం కడదాకా ప్రయత్నించాలి. అప్పుడే మనిషి రాకపోకలకు అర్థం ఉంటుంది.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని మహమ్మద్ నగర్ మండలం, కొమ్మలంచ గ్రామం. నిజాంసాగర్ మండలం, వడ్డేపల్లి గ్రామంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, వారికి సంపూర్ణ స్థాయిలో న్యాయం చేకూరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్ తోపాటు సంబంధిత రెవెన్యూ సిబ్బంది, రైతులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, తదితరులు, ఉన్నారు.

బారాస పార్టీ సభ్యత్వంకట్టిన ఇన్సూరెన్స్ రూ. 2లక్షల చెక్కు అందజేత

బాన్స్ వాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి.....

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్త జగ్గ లక్ష్మణ్ ప్రమాద వశత్తు మరణించిన వారి కుటుంబం కు బారాస పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును బోర్లం గ్రామ నాయకులతో కలిసి జగ్గ కాశవ్వ కుటుంబానికి మాజీ మంత్రివర్యులు, మాజీ స్పీకర్, బాన్స్ వాడ నియోజకవర్గం శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ నేర్రే నర్సింలు, బోర్లం గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోపన్ పల్లి సాయిలు, మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ గౌడ్, రెడ్డి సంగం అధ్యక్షులు పెద్ద పెట్లోళ్ల పర్వం రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మంద శ్రీనివాస్, బోర్లం గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు సయ్యద్ జలీల్, మన్నె చిన్న సాయిలు మన్నె రమేష్, మమ్మాయి లక్ష్మణ్, పూజం జీవన్, సునుగురు సత్యం, మన్నె భూషణ్ ,డాక్టర్ సాయిలు, జోగోళ్ళ మోహన్, జగ్గ ఆనంద్, నల్లోళ్ల సాయిలు,శ్రీహరి, వహిద్, మోచి గంగారాం, నర్సింలు, డి. రాజ్ కుమార్, తదితరులు, పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ నేరాలపై ప్రస్తుత కాలంలో వాట్స్అప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలి.కార్యక్రమములో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు.ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎవరైనా హెల్ప్ లైన్ నెంబర్ కు 1930 కాల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ భగవాన్, జమిందార్ వెంకన్న, కానిస్టేబుల్ విజయ్, ప్రసాద్ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ డ్రైవర్ల ఆందోళన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న డ్రైవర్ల సమస్యలను డ్రైవర్లు ఆందోళన కార్యక్రమం చేపట్టారు.తమ సమస్యలను పరిష్కరించాలని నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేసే డ్రైవర్లు తమ సమస్యలను పరిష్కరించాలని అనేకమార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చి చర్చించినప్పటికీ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడంతో ఉదయం నుంచి మున్సిపల్ డ్రైవర్లు అంతా విధులను బహిష్కరించి ఆందోళన చేపట్టారు. ప్రధానంగా పెట్రోల్ బంక్ యజమానులు మున్సిపల్ వానాల్లో వేసే పెట్రోల్ రసీదులను డ్రైవర్లే డబ్బులు చెల్లించి పుస్తకాలను తీసుకెళ్లాలని,కంప్యూటర్ బిల్లు పొందటానికి కావలసిన పేపర్ కొనుగోలుకు డ్రైవర్లే డబ్బులు చెల్లించాలని ఒత్తిడి తీసుకొస్తున్నారని ఇటీవల ఒక డ్రైవర్ పైన పెట్రోల్ బంక్ నిర్వాహకులు దాడి చేయడం జరిగిందని,వీటి అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోక పోవడంతో పాటు వాహనాల రిపేరుకు లక్షల రూపాయలు ప్రైవేట్ మెకానిక్ షాప్ లో తీసుకుంటున్నారని, తక్కువ ఖర్చులో వాహనాల మెయింటెనెన్స్ కొనసాగించుకోవటానికి మెకానిక్ షెడ్యూల్ ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించినప్పటికీ ఇంతవరకు దాన్ని ఏర్పాటు చేయలేదని, అదేవిధంగా మున్సిపల్ డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన వేయి రూపాయల వేతనాన్ని మూడు నెలలు ఇచ్చి వాపోస్ తీసుకోవడం జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా దాన్ని అమలు జరుపుతున్నప్పటికీ నిజాంబాద్ కార్పొరేషన్ లో మాత్రం కేవలం డ్రైవర్లకు మాత్రమే ఇవ్వటం లేదని అన్నారు. అదేవిధంగా చనిపోయిన కార్మికులకు 20వేల రూపాయలు దాన సంస్కారాలకు ఇవ్వాలని నిజాంబాద్ కార్పొరేషన్ లో అమలు జరపకపోవడంతో దశాబ్దాల పాటు పనిచేసిన కార్మికులకు కార్మికులే కొంత జమ చేసుకొని చెల్లిస్తున్నారని, ఈ రకమైన నిర్లక్ష్యం అధికారులు విడనాటి సమస్యలను పరిష్కరించాలని ఈ ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళన కార్యక్రమానికి మున్సిపల్ యూనియన్ నాయకులు సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు పాల్గొని సంఘీభావాన్ని ప్రకటించి వారికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డ్రైవర్ల యూనియన్ నాయకులు భూపతి ఏకనాథ్, సంతోష్ గౌడ్, కిరణ్, లక్ష్మణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

20న ప్రజా పరిషత్ సభ్యుల సర్వసభ్య సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండల పరిషత్ సభ్యుల సర్వసభ్య సమావేశం మే 20 సోమవారం రోజున ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్ సమావేశపు మందిరంలో ఎంపీపీ దొడ్ల నీరజ వెంకటరామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు బాన్సువాడ ఎంపీడీవో ఎండి బషీరుద్దీన్ శుక్రవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు సంపూర్ణ నివేదిక పత్రాలతో మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని ఆయన సూచించారు. మండల పరిషత్ సభ్యులతోపాటు జడ్పిటిసి, ఎంపీటీసీలు, సంబంధిత అధికారులు, నాయకులు, అందరూ సకాలంలో హాజరై మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

త్వరలో గ్రూప్ 4 ఎంపిక జాబితా

రాష్ట్రంలో గ్రూప్ 4 ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేయడంపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ దృష్టి సారించింది. 8,180 గ్రూప్- 4 ఉద్యోగాల భర్తీకి గతేడాది జులై ఒకటో తేదీన గ్రూప్ -4 రాతపరీక్ష నిర్వహించి, ఈ ఏడాది ఫిబ్రవరి 9న మెరిట్ జాబితాను కమిషన్ ప్రకటించిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో త్వరలోనే గ్రూప్-4 ఉద్యోగాల భర్తీకి సంబంధించి ధృవపత్రాల పరిశీలన నిర్వహించనున్నట్లు టిఎస్పిఎస్సి వెల్లడించింది. జనరల్ అభ్యర్థులను 1:3 నిష్పత్తిలో, పిడబ్ల్యూడి అభ్యర్థులను 1:5 నిష్పత్తిలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు పిలవనున్నారు. కమ్యూనిటీ, నాన్ క్రిమి లేయర్(బిసిలకు), బిడబ్ల్యూడి సర్టిఫికెట్స్, స్టడీ లేదా రెసిడెన్స్ సర్టిఫికెట్స్(ఒకటో తరగతి నుంచి 7వ తరగతి వరకు),ఇతర రిజర్వేషన్లు కలిగి ఉన్న అభ్యర్థులు ఆయా సర్టిఫికెట్లు, వయోపరిమితి సడలింపుకు సంబంధించిన పత్రాలు, విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని కమిషన్ సూచించింది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 18-05-2024

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లోక్య నాయక్ కు నివాళులర్పించిన

కాంగ్రెస్ పార్టీ నాయకులు మునగాల రమణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపూర్

సంస్థాన్ నారాయణపురం మండల రాచకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనారోగ్యంతో మృతి చెందాడు.వారి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మునగాల రమణరెడ్డి,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు బిక్షపతి నాయక్,నారాయణపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి మహ్మదాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోతు సురేష్ యాదవ్,చిలుకూరి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

భువనగిరి గడ్డ బిఆర్ఎస్ పార్టీ అడ్డ క్యామ మల్లేష్ గెలుపు పక్కా

బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు చింతకింది ఉష

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలవడం పక్కా అని మహిళ అధ్యక్షురాలు చింతకింది ఉష ఒక ప్రకటనలో పేర్కొన్నారు.క్యామ మల్లేష్ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి పార్టీకి పట్టు కొమల్లా ఉండి పని చేసిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు.ఇదే స్ఫూర్తితోనే త్వరలో జరగబోయే పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలకు ఏర్పాటు కోసం ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో నిజామాబాద్ జిల్లాలో ఈ విద్యా సంవత్సరంలోనే ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చెయ్యాలని విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోషమైన మహేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాలు,విద్యావేత్తలు,విద్యార్థులు అనేకమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.అయితే జెఎన్టియు నుంచి కూడా కళాశాల ఏర్పాటుకు అనుమతి లభించిన,ఏర్పాటు మాత్రం జరగలేదు అని అన్నారు.అదే విధంగా అనేక సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రభుత్వ పాలి టెక్నిక్ కళాశాలను,ఇంజనీరింగ్ కళాశాలగా మార్చు కోవడానికి అన్ని సదుపాయాలు ఉన్నాయని గతంలోనే ప్రభుత్వానికి నివేదికలు పంపించిన గత ప్రభుత్వము ఆ రకమైన కృషి మాత్రం చేయలేదు అని అన్నారు. అయితే ఇప్పుడు నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఇంజ నీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈ మధ్య కాలంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తామని బహి రంగంగా ప్రకటించారన్నారు.అదేవిధంగా నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు జరుగుతే అనేక వందల మంది పేద,మధ్య తరగతి విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యను అభ్యసించడానికి వీలు కలుగుతుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని క వెంటనే ఇక్కడున్నటువంటి ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ విద్యా సంవత్సరం ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేసే రకంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర సహాయ కార్యదర్శి ఆజాద్ నగర కమిటీ సభ్యులు వేణుగోపాల చారి,నాయకులు మారుతి,ఆసిఫ్ పాల్గొన్నారు.

ఎంసిపిఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శిగా పసుపులేటి వెంకటేష్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా సహాయ కార్యదర్శిగా పసుపులేటి వెంకటేష్ నియమితులయ్యారు. జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి సింగతి సాంబయ్య, జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ లు ఈ మేరకు వెంకటేష్ కు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం పార్టీ రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు సాంబయ్య రాజేంద్రప్రసాద్ లు మాట్లాడుతూ, వామపక్ష భావాలు మెండుగా ఉండి, గత 17 సంవత్సరాలుగా పార్టీలో, యువజన సంఘంలో రాష్ట్రస్థాయిలో పనిచేసి, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్నో ఉ ద్యమాలు నిర్మించి, పోరాటాలు చేసిన ప్రజల పక్షపాతి, యువజన సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన యువనేత వెంకటేష్ అని తెలిపారు. జిల్లా ప్రజలకు సుపరిచితుడైన వెంకటేష్ ఎన్నో కేసులను, నిర్బంధాలను ఎదుర్కొన్నాడని,ఆయన పోరాటాలను గుర్తించి ఆయనకు జిల్లా కమిటీల స్థానం కల్పించామని తెలిపారు. వెంకటేష్ రాష్ట్రంలో, జిల్లాలో పార్టీని, ప్రజాసంఘాలను బలోపేతం చేస్తాడని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల్లో కొన్ని అనివార్య కారణాలవల్ల కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీలో సైతం ఇన్నాళ్లు ప్రజలు ఇబ్బంది పెట్టిన భూకబ్జాదారులను, అవినీతిపరులను, కాంగ్రెస్ నాయకులను కించ పరిచిన వారిని కాంగ్రెస్ లో చేర్చుకోవడం, కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఒంటెద్దు పోకడలు భరించలేక, ఇంతకాలం ప్రజాసమస్యలపై పోరాడిన తాను ఆ పార్టీలో ఇమడలేక కాంగ్రెస్ ను వీడానని తెలిపారు. త్యాగాల పునాదులపై ఏర్పడ్డ, ప్రజాసమస్యల పరిష్కార వేదికైనా ఎంసిపిఐ(యు)తిరిగి చేరడం ఆనందంగా ఉందన్నారు. తిరిగి జిల్లాలో పార్టీని ప్రజాసంఘాల బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో పదవి బాధ్యతలను అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) నాయకులు కామెర పద్మ, దుర్గం లక్ష్మీ, రాజారాం, వంశీ, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పున: ప్రారంభానికి ముందే మౌలిక వసతులూ కల్పించాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిలి

జూన్ 10 లోపు పాఠశాలలో కనీస సదుపాయాల కల్పన పూర్తి చేయాలి

20 రోజుల వ్యవధిలో మంజూరు చేసిన పనులు పూర్తి చేయాలి

ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు, తదితర అంశాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఎస్ పాఠశాలల పునః ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన కనీస మౌలిక వస్తువుల కల్పన పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే అభివృద్ధి పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ను విజయవంతంగా నిర్వహించడంలో కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు ప్రభుత్వ సిబ్బంది పోషించిన పాత్రను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపద్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు మంచి పురోగతి సాధించారని, దాదాపు ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ కమిటీని ఏర్పాటు చేసి కనీస మౌలిక వస్తువుల పనులు గ్రౌండ్ చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన కనీస మౌలిక వసతుల కల్పన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని, పాఠశాలలను పున: ప్రారంభించేందుకు మనకు మరో 20 రోజుల గడువు మాత్రమే ఉందని, ఆ లోగా మంజూరు చేసిన అభివృద్ధి పనులను తప్పనిసరిగా పూర్తి చేసి పాఠశాలను ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో బాలికల విద్యార్థులకు సంఖ్య ప్రకారం తప్పనిసరిగా ప్రత్యేకంగా టాయిలెట్లు ఉండాలని, వీటిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల పెయింటింగ్ వేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన చోట పెయింటింగ్ పనులు సైతం చేపట్టాలని, మంజూరు చేసి ఇప్పటివరకు గ్రౌండ్ కాని పనులు త్వరితగతిన గ్రౌండ్ చేయాలని సీఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూని ఫామ్ జిల్లాలకు చేరుతున్నాయని, ఇప్పటి వరకు 17 జిల్లాలకు బట్ట చేరిందని, మరో 3 రోజులలో మిగిలిన జిల్లాలకు యూనిఫామ్ బట్ట చేరుతుందని సిఎస్ తెలిపారు. జిల్లాలో కుట్టు మిషన్లలో అనుభవం కలిగిన గుర్తించిన స్వశక్తి మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫాంలో కుట్టే ఆర్డర్ అందించాలని సి ఎస్. కలెక్టర్లకు సూచించారు. పాఠశాలలు పున ప్రారంభానికి ముందే విద్యార్థులందరికీ తప్పనిసరిగా యూనిఫారం లు సన్నద్ధమయ్యేలా రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని సీఎస్ సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం లక్ష్యంగా మార్చి 15 నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లక్షా 15 వేల దరఖాస్తులను పరిష్కరించామని, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసినందున మరోసారి ధరణి దరఖాస్తుల ప్రత్యేక డ్రైవ్ పునః ప్రారంభించాలని, మే చివరి నాటికి ధరణి పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, ధరణి దరఖాస్తుల పరిష్కారం పై జిల్లా కలెక్టర్లు రెగ్యులర్గా తహసిల్దారులతో సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా పెండింగ్ సమస్యలను పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన మార్పులు ధరణి మాడ్యుల్స్ లలో చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులలో అధికంగా రెవెన్యూ, ధరణి సంబంధిత సమస్యలు అధికంగా వస్తున్నాయని, వీటి ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. డిసెంబర్ 8న ప్రజావాణి కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ప్రారంభించామని, ఎన్నికల నేపథ్యంలో జూన్ 07 వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేశామని, ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభానికి ముందే పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సీఎస్ అన్నారు. లోక్ సభ ఎన్నికల పోలింగ్ ఉన్నప్పటికీ రికార్డు సమయంలో 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, మరో 15 లక్షల మెట్రిక్ టన్నుల మేర కొనుగోలు చేయాల్సి ఉందని, వీటిని సత్వరమే కొనుగోలు చేయాలని అన్నారు. 5 రోజులపాటు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలని సీఎస్ సూచించారు. రైతులకు ఎట్టి పరిస్థితులలో నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తి స్థాయిలో ప్రారంభించామని, చివరి దశలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు పురోగతి అంశాలను ఎప్పటికప్పుడు ప్రచారం చేయాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వేలం వేశామని, వీటిని త్వరితగతిన కొనుగోలు దారులకు అప్పగించాలని, గోడౌన్ల నుంచి త్వరితగతిన ధాన్యం తరలింపు పూర్తి కావాలని సీఎస్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పాఠశాలల్లో.పెండింగ్ పనులు పూర్తి చేయాలని, పాఠశాల ప్రారంభానికి ముందే విద్యార్థులకు అసౌకర్యాలు లేకుండా చూడాలన్నారు. ధాన్యాన్ని త్వరగా సేకరించాల న్నారు. రైతులకు అండగా ఉండాలన్నారు.జిల్లా లో సిఎంఆర్ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ప్రజావాణి, ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలన్నారు.ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారి బ్రాహ్మీరావు, పౌర సరఫరాల శాఖ మేనేజర్ హరికృష్ణ, డీఆర్డీఓ శ్రీనివాస్ రావు,షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి విజయ లక్ష్మి ,పిడి మేప్మ ఇందిరా సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నాగమడుగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపు బాధితుల ప్రత్యేక సమావేశం...

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ కేంద్రంలోని నల్లమడుగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపు బాధితుల సమావేశాన్ని ఇరిగేషన్ అధికారులు శుక్రవారం నిర్వహించారు. నాగమడుగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పరిధిలో కొమ్మలంచ, వడ్డేపల్లి, గ్రామానికి చెందిన రైతుల భూములు మునిగిపోయాయి. దానికి సంబంధించి ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందించే విషయంలో సంబంధిత ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల తోపాటు ముంపు బాధితుల రైతులతో ఆయా గ్రామాల పుర ప్రముఖులతో సమావేశం నిర్వహించడం జరిగింది. బాధితులు ప్రభుత్వం ఆర్థిక సాయం పెంచాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్ తో పాటు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో పాటు నాగమడుగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపు బాధితులు, గ్రామ పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.

ఇక్కడ న్యాయం జరగకపోతే ఢిల్లీకి వెళ్లి కంప్లైంట్ చేస్తా..

మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్‌ను కలిశారు. మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని డిస్‌క్వాలిఫై చేయాలని కంప్లైంట్ ఇచ్చారు. ఎన్నికల్లో ఓటర్లను మభ్య పెట్టడమే లక్ష్యంగా ఒక్కో ఓటర్‌కు రూ.500 చొప్పున డబ్బులు పంచారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై ఇప్పటికే చాలాసార్లు పోలీసులకు కంప్లైంట్ చేశానని.. ఎవరూ పట్టించుకోవడం లేదని కూడా పేర్కొన్నారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, మరో ఆరుగురు ఎమ్మెల్యేలు ఫామ్‌హౌజ్ నుంచి డబ్బులు పంపిణీ చేశారని ఆరోపించారు. బూత్‌ల వారీగా లెక్కలు కట్టి ఎన్వలప్ కవర్‌లలో ఒక్కో గ్రామానికి డబ్బులు పంపిణీ చేశారని చెప్పారు. తాను 20కి పైగా కార్లు ఉన్నాయని ఫిర్యాదు చేస్తే ఒక్క కారును పట్టుకొని పోలీసులు హడావిడి చేశారని అన్నారు. తెలంగాణలో ఇంకా బీఆర్ఎస్ అధికారంలో ఉందని మెదక్ పోలీసులు భావిస్తున్నట్లు కంప్లైంట్‌లో రఘునందన్ రావు మెన్షన్ చేశారు. ఇక్కడ న్యాయం జరుగకపోతే ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘం వద్ద ఫిర్యాదు చేస్తానని అన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 18-05-2024

ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- సకాలంలో పాఠశాలల్లో మౌళిక వసతుల పనులు పూర్తి చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- జూన్ 10 లోపు పాఠశాలలో కనీస సదుపాయాలు పూర్తి చేయాలి
- 20 రోజుల వ్యవధిలో మంజూరు చేసిన పనులు పూర్తి చేయాలి
- నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి
- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, ధరణి దరఖాస్తులు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీ.ఎస్.

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన మౌళిక వసతుల పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే అభివృద్ధి పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, రెవెన్యూ ఆదనపు కలెక్టర్ ఎం.డేవిడ్‌తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ను విజయవంతంగా నిర్వహించడంలో కలెక్టర్ లు, ఇతర ఉన్నతాధికారులు, ప్రభుత్వ సిబ్బంది పోషించిన పాత్రను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులను అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపద్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు మంచి పురోగతి సాధించారని, దాదాపు ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ కమిటీని ఏర్పాటు చేసి కనీస మౌళిక సదుపాయ పనులు గ్రౌండ్ చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన కనీస మౌళిక వసతుల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని, పాఠశాలలను పునః ప్రారంభించేందుకు మనకు మరో 20 రోజుల గడువు మాత్రమే ఉందని, ఆ లోగా మంజూరు చేసిన అభివృద్ధి పనులను తప్పనిసరిగా పూర్తి చేసి పాఠశాలను ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో బాలికల సంఖ్య ప్రకారం తప్పనిసరిగా ప్రత్యేకంగా టాయిలెట్లు ఉండాలని, వీటిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు పెయింటింగ్ వేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన చోట పెయింటింగ్ పనులు సైతం చేపట్టాలని, మంజూరు చేసి ఇప్పటి వరకు గ్రౌండ్ కాని పనులు త్వరితగతిన గ్రౌండ్ చేయాలని సీఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూని ఫామ్ జిల్లాలకు చేరుతున్నాయని, ఇప్పటి వరకు 17 జిల్లాలకు బట్టలు చేరాయని, మరో 3 రోజులలో మిగిలిన జిల్లాలకు యూనిఫామ్ బట్టలు చేరతాయని సిఎస్ తెలిపారు. జిల్లాలో కుట్టు మిషన్లలో అనుభవం కలిగిన గుర్తించిన స్వశక్తి మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫాంలు కుట్టే ఆర్డర్ అందించాలని సి.ఎస్. కలెక్టర్లకు సూచించారు. పాఠశాలలు పున ప్రారంభానికి ముందే విద్యార్థులందరికీ తప్పనిసరిగా యూనిఫారంలు అందించే విధంగా సన్నద్ధమయ్యేలా రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని సీఎస్ సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం లక్ష్యంగా మార్చి 15 నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లక్షా 15 వేల దరఖాస్తులను పరిష్కరించామని, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసినందున మరోసారి ధరణి దరఖాస్తుల ప్రత్యేక డ్రైవ్ పునః ప్రారంభించాలని, మే చివరి నాటికి ధరణి పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, ధరణి దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా కలెక్టర్లు రెగ్యులర్‌గా తహసిల్దారులతో సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా పెండింగ్ సమస్యలను పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన మార్పులు ధరణి మాడ్యుల్స్ లలో చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులలో అధికంగా రెవెన్యూ, ధరణి సంబంధిత సమస్యలు అధికంగా వస్తున్నాయని, వీటిని ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. డిసెంబర్ 8న ప్రజావాణి కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ప్రారంభించామని, ఎన్నికల నేపథ్యంలో జూన్ 7 వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేశామని, ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభానికి ముందే పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సీఎస్ అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరపై కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, మిల్లుల వద్ద ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని, అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో పెట్టాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా సత్వరమే కొనుగోలు జరిగేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా కనీస మౌళిక సదుపాయాలైన టాయిలెట్లు, త్రాగు నీరు, చిన్న చిన్న రిపేర్ల పనులు పూర్తి చేస్తున్నామని, చేసిన పనులను సమోదు చేసి సకాలంలో బిల్లులు చెల్లింపులు చేస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి, సకాలంలో రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తున్నామని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు అవసరమైన టార్పాలను అందుబాటులో ఉంచామని, వాతావరణంలోని మార్పులను రైతులకు ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల ద్వారా రైతులకు సమాచారం అందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నరసింహరావు,జడ్పీ సీఈవో నర్మద, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, డి.హెచ్.ఎస్.ఓ మరియన్న,డి.ఏ.ఓ అభిమన్యుడు, ఆర్.అండ్ బి ఈ తానేశ్వర్,జిల్లా విద్యా శాఖ అధికారి రామారావు, డియం సివిల్ సప్లై కృష్ణవేణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నవ సమాజ నిర్మాణానికి కీలక పాత్ర యువతే...

వి.జగదీశ్వర్ గౌడ్,శ్రీ కృష్ణ యూత్ వ్యవస్థాపకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

నవ సమాజ నిర్మాణానికి కీలక పాత్ర యువతే అని,సమాజంలో ప్రత్యేక గుర్తింపు యువతకు మాత్రమే ఉంటుందని,శ్రీ కృష్ణ యూత్ 1998సం నుంచి సమాజ నిర్మాణానికి ప్రజలకు మేలు చేసే విధంగా శ్రీ కృష్ణ యూత్ కార్యాలయం ఏర్పాటు చేసి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు వ్యవస్థాపకులు వి.జగదీశ్వర్ గౌడ్..శుక్రవారం నల్లగండ్ల గ్రామంలోని శ్రీ కృష్ణ యూత్ కార్యాలయంలో నందు శ్రీ కృష్ణ గౌడ్ 52వ జయంతిని పురస్కరించుకుని గ్రామ సభ్యులు,యూత్ సభ్యులు,నియోజకవర్గ నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,బాలరాజు ముదిరాజ్,శ్రీ కృష్ణ యూత్ ప్రెసిడెంట్ ఆదిత్య ముదిరాజ్,మాజీ అధ్యక్షులు ప్రదీప్,భాస్కర్,జయ సాయి,సభ్యులు మధు యాదవ్,శివనంద్ రెడ్డి,సాయిరాజ్,సతీష్,నియోజకవర్గ నాయకులు రామారావు,చంద్ర రెడ్డి,రాజీ రెడ్డి,గోపాల్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు..

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

విద్యుత్ వినియోగదారులకు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ ఎస్‌టి మల్లేశం శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 11కేవి విద్యుత్ లైన్ మరమ్మతులు, విద్యుత్ లైన్ లను తాకుతూ, దగ్గరగా ఉన్న చెట్టుకొమ్మలను కట్టు వేయడం కొరకు శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. పట్టణంలోని విద్యానగర్, మున్సిపల్ కార్యాలయం, సింగరేణి ఏరియా జిఎం కార్యాలయం, అంగడి బజార్, రామన్ కాలనీ, యాపల్, కేకే 2, టోల్ ప్లాజా, అందుగుల పేట, ఊరు మందమర్రి, ఎర్రగుంటపల్లి, గఫూర్ బాబా పరిధిలోని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

డిపో 1 మేనేజర్ ఆనంద్ ను కలిసిన ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ కమిటీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నూతనంగా ఏర్పడిన ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ వన్ డిపో మేనేజర్ ఆనంద్, అసిస్టెంట్ మేనేజర్ సత్యనారాయణ, ఎం.ఎఫ్ శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సివి రావు,జిల్లా అడ్వైజర్ పరశురాం, రీజనల్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.ఎస్.నారాయణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వీరేందర్, పాండు, ఎల్.గంగారరామ్,రీజినల్ మధు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేసిన కాసిపేట 2 గని కార్మికులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలోని కాసీపేట -2 గనిలో విధులు నిర్వహిస్తూ,ప్రమాదవశాత్తు అకాల మరణం చెందిన సీనియర్ మైనింగ్ సర్దార్ మచ్చ రమేష్ కుటుంబానికి గని ఉద్యోగులు విరాళాన్ని అందజేశారు.గని కార్మికులు అందరూ కలిసి సేకరించిన విరాళం 1,10,100 రూపాయల నగదును గని కార్మిక సంఘాల నేతలు శుక్రవారం పట్టణంలోని సిఐఎస్ఎఫ్ కాలనీ లోని రమేష్ నివాసంలో ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ,తమ తోటి ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలని,తమ వంతు బాధ్యతగా ఆర్థిక సహాయం అందజేశామని తెలిపారు.ఈ కార్య క్రమంలో ఏ ఐ టీయూసీ గని పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్,మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ సుభాష్ చంద్రబోస్, మైనింగ్ సర్దార్ కేతన్, వినోద్, టిబిజికెఎస్ నాయకులు సారంగపాణి, సిఐటియు గని పిట్ కార్యదర్శి సురేష్, ఐఎన్టీయూసీ నాయకులు కారకూరి తిరుపతి, రాజకొమురయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కాసీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో జగన్నాధుల దేవేందర్ మృతి చెందగా, తుంగపిండి రమేష్ తీవ్ర గాయాల పాలయ్యాడని కాసీపేట ఎస్ఐ వి ప్రవీణ్ కుమార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవేందర్, రమేష్ లను సంగారెడ్డి జిల్లాకు చెందిన మంగలి ప్రసాద్ అనే ఐచర్ వ్యాన్ డ్రైవర్ (వ్యాన్ నెంబర్ ఏపి 28టిసి 7923) కూలి పని నిమిత్తం రెబ్బెన కు తీసుకువెళుండగా, మార్గమధ్యలో మధుర జంక్షన్ హోటల్ సమీపంలో సోమగూడెం బైపాస్ రోడ్డు వద్ద గుర్తుతెలియని లారీని వెనక నుండి ఢీకొట్టడంతో జగన్నాధుల దేవేందర్ అక్కడక్కడ మృతిచెందగా, తుంగపిండి రమేష్ ఎడమ చెప్పకు, ఎడమ కాలు తొడకు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. ఐచర్ వ్యాన్ డ్రైవర్ మంగలి ప్రసాద్ వ్యాన్ ను అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతోనే ప్రమాదం జరిగి దేవేందర్ మృతి చెందాడని దేవేందర్ అన్న జగన్నాధుల రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాదు చేస్తున్నామన్నారు.

తిరుమల వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణా రావు, ఎమ్మెల్సీ నవీన్ రావు

ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఉదయం పురఅభిషేక దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎంఎల్సీ కుర్మయ్య నవీన్ రావు కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకుని, స్వామి వారి ప్రత్యేక సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాట్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు, జిడిపల్లి రాజేశ్వర్రావు, నాయినేని తులసీరావు, రవిరాజు, రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి లు తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా... పలువురికి గాయాలు....

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జంలం వద్ద శుక్రవారం అతివేగం తో అదుపు తప్పి ఆటో చెట్టును డికోనగా ఆటో బోల్తా పడింది... వివరాలు ఇలా ఉన్నాయి ....టిఎస్ 16 యూపీ 9137 ఆటో ధర్మబాద్ గ్రామం నుండి జన్కంపేట్ దర్గాకు వెళ్తున్న సమయంలో ప్రధాన రహదారిపై చెట్టును అతి వేగంతో డీకొనగా ఆటో బోల్తా పడడంతో ఆటోలో ప్రయాణిస్తున్న పలువురు మహిళలకు, చిన్నారులకు, తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన మహిళలను స్థానికులు జిల్లా కేంద్రంలోని ఓ ఆసుపత్రికి తరలించారు.

సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుడ్ల అర్జున్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

సోషల్ మీడియా కోఆర్డినేటర్లతో కలసి భోజనం చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి పార్లమెంటు ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి మాట నిలబెట్టుకున్నారు. గురువారం మాదాపూర్ లోని దస్పల్లా హోటల్ లో రాష్ట్ర స్థాయి సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కలిసిన రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ.. గుడ్ల అర్జున్,ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన యువకులకు రానున్న ఎన్నికల్లో రోజుల్లో సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి,కౌన్సిలర్, కార్పొరేటర్ టికెట్లను ఎక్కువ శాతం వారికి కేటాయిస్తామని అలాగే పార్టీ నామినేటెడ్ పదవుల్లో కూడా యూత్ కాంగ్రెస్ వాళ్లకే ప్రాధాన్యత కలిపిస్తామని ఆయన భరోసా కల్పించారు.అదేవిధంగా యువకులందరు పార్టీ కోసం పని చేయాలనీ సోషల్ మీడియా వల్లే అధికారం లోకి వచ్చామని అయన మరొక సారి గుర్తుచేశారు సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు మరింత ఉత్సహంగా పని చేయాలనీ అయన పిలుపునిచ్చారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 18-05-2024

ఏండిఏంఏ డ్రగ్‌ను పట్టుకున్న సైబరాబాద్ ఎస్ఓటి పోలీసులు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

విశ్వసనీయ సమాచారం మేరకు సైబరాబాద్ ఎస్ఓటీ మాదాపూర్ టీం కూకట్‌పల్లి పోలీస్‌లు కూకట్‌పల్లి స్టేషన్ పరిధిలోని శేషాద్రినగర్ లో ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకుని వారి వద్దనుండి 3 గ్రాముల ఏం డి ఏం ఏ డ్రగ్ ను స్వాధీనం చేసుకుని వారిని విచారిస్తున్నారు.బెంగళూరు లో పనిచేస్తున్న వీరి మిత్రుడైన ప్రేమ్ సాయి అనే యువకుడు వీరికి సప్లయి చేస్తున్నట్లు తెలుస్తోంది.

నిందితులు : 1). నీలేష్ రెడ్డి ఎస్ /ఓ శ్రీనివాస్ రెడ్డి, వయస్సు (26) ఓసీసీ : ఫ్యాషన్ డిజైనర్, ఆర్ /ఓ శేషాద్రినగర్, కూకట్‌పల్లి, 2). కట్టా రాజశేఖర్ రెడ్డి ఎస్ /ఓ శ్రీనివాస్ రెడ్డి, వయస్సు (29)ఓసీసీ ఫ్యాషన్ డిజైనర్ ఆర్ /ఓ ఫ్లోట్ నెం. 481/ఏ , జూబ్లీ హైట్స్, రోడ్ నెం 86, జూబ్లీ హిల్స్.3). ప్రేమ్ సాయి, బెంగుళూరు (అబ్సకండింగ్). కూకట్ పల్లి పోలీసులు విచారిస్తున్నారు. మరొకేసులో సైబరాబాద్ ఎస్ఓటీ మాదాపూర్ టీం జగద్గిరిగుట్ట పోలీస్ లు జగత్‌గిరిగుట్ట పీఎస్ పరిధిలోని బాలకృష్ణ హైస్కూల్, తులసినగర్ వద్ద 2 విద్యార్థులను పట్టుకుని 02 చిన్న జిప్ కవర్లలో 03 గ్రాముల ఏం డి ఏం ఏ డ్రగ్, చిన్న ప్యాకెట్లలో ఉన్న 45 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో రోహిత్ అనే విజయవాడ కు చెందిన యువకుడు (ఇంతకుముందు బెంగుళూరు విమానాశ్రయంలో పనిచేశారు) హైదరాబాద్ వచ్చి డ్రగ్ డెలివరీ చేశాడు అని తెలుస్తుంది. నిందితుల వివరాలు..

ఏ 1) రోహిత్, వయస్సు. 23 సంవత్సరాలు,అర్ /ఓ పోరంకి ప్రాంతం, విజయవాడ (పెడ్లర్ సరఫరాదారు - పరారీ) 2) తిలక్ సింగ్ ఎస్ /ఓ బల్వంత్ సింగ్, వయస్సు 22, ఓసీసీ . కొంపల్లిలోని శివ శివాని డిగ్రీ కళాశాలలో విద్యార్థి, అర్ /ఓ హెచ్ .ఎన్ ఓ.. 42-592, షిరిడీ హిల్స్, జగద్గిరిగుట్ట , ఎన్ /ఓ డెహరాడూన్, ఉత్తరాఖండ్ రాష్ట్రం, (పెడ్లర్)3) జూలపల్లి అఖిల్ శివ, ఎస్ /ఓ చంద్ర శేఖర్, వయస్సు 22, ఓసీసీ . విద్యార్థి.బి బి ఏ 3వ సంవత్సరం అలగప్ప విశ్వవిద్యాలయం, చెన్నై, ఆర్ /ఓ ఫ్లాట్ 506, బ్రిక్స్ స్కై వుడ్ అపార్ట్‌మెంట్, గోపన్‌పల్లి, తెల్లాపూర్, ఎస్ /ఓ ఫ్లాట్ నం. ఎఎస్ 4, జి ఎన్ ఆర్ టవర్స్, ప్రసాదం పాడు, విజయవాడ. (పెడ్లర్) విచారిస్తున్న జగద్గిరిగుట్ట పోలీసులు..

పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాములవారి 331వ ఆరాధనోత్సవాలు

శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కమిటీ 2023, ఆరాధన కమిటీ 2024 ఆధ్వర్యంలో ఆరాధన మహోత్సవం

తెలంగాణ విశ్వబ్రాహ్మణ ఆత్మ గౌరవ భవన నిర్మాణ ప్రాంగణం ఉప్పల్ భగాయత్‌లో ఘనంగా వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

భవిష్యత్తులో జరగబోయే సంఘటనలను ముందుగానే తన దివ్య దృష్టితో వీక్షించి తన కాలజ్ఞానంలో పొందుపరిచి భవిష్యత్తు తరాలకు మార్గదర్శిగా నిలిచిన కాలజ్ఞాన తత్వవేత్త శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు సజీవ సమాధిలోకి ప్రవేశించి 331 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం ఉప్పల్ బగాయత్ లోని తెలంగాణ విశ్వబ్రాహ్మణ ఆత్మ గౌరవ భవన నిర్మాణ ప్రాంగణంలో తెలంగాణ విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవనము(ఉప్పల్ భగయత్) వెల్ఫేర్ ట్రస్ట్ వారి సౌజన్యంతో ఆరాధన కమిటీ అధ్యక్షులు ఉప్పోజి బలవంత చారి, ప్రధాన కార్యదర్శి సుంకోజు పోతులూరి చారి,కోశాధికారి దేవరకొండ వెంకటాచారి, ప్రచార కార్యదర్శి వెలకుర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామివారి ఆరాధన కార్యక్రమంలో భాగంగా అఖండ దీపారాధన, పతాకావిష్కరణ, కంకణ ధారణ, నవగ్రహ మండప ఆరాధన, వీరబ్రహ్మేంద్ర స్వామి పూజ, అష్టోత్తరము, స్వామివారి మూల మంత్ర హోమము, పూర్ణాహుతి, ఆరగింపు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన నందికొండ జగద్గురు కాళహస్తి చార్య మహా సంస్థానం శ్రీ గాయత్రీ పీఠం పీఠాధిపతులు డాక్టర్ శ్రీకాంతేంద్ర స్వామి విచ్చేసి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి యొక్క గొప్పతనాన్ని ప్రత్యేకతను గూర్చి వివరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు చిట్టినోజు ఉపేంద్ర చారి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ చారి, సలహాదారులు ఏరోజు వేణుగోపాల్ చారి, కుందారం గణేష్ చారి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాస చారి, దానకర్ణ చారి, ఉపాధ్యక్షులు బిక్షపతి చారి, రాళ్ల బండి విష్ణు చారి, తంగళ్ళపల్లి నరసింహ చారి, స్వర్ణకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు వింజమూరి రాఘవాచారి, సుంకోజు రమేష్ చారి, పసునూరి బిక్షపతి చారి, పెద్దపల్లి బ్రహ్మచారి, బొల్లోజు శ్రీనివాస్ చారి, మేడోజూ రామరాజు చారి, రాజమల్లు చారి, అనంతపురం నరేష్ చారి, చెన్నోజు వీరాచారి, మునిగంటి బ్రహ్మచారి, బాచుపల్లి రమేష్ చారి, సొల్లేటి శ్రీనివాస్ చారి, భైరవజు రవీందర్ చారి, రాయపల్లి కృష్ణమాచారి, నాగోజు రామాచారి, పర్వతం శ్రీనివాస చారి, బంగారం మల్లేశం చారి, చెన్నోజు రవి కిరణ్ చారి, దార్ల శ్రీనివాస చారి, లింకోజు యాదగిరి చారి, వెలకుర్తి సువర్ణ చారి, రాయ బండి కరుణాచారి, హనుమకొండ శేఖర్ చారి, పడకంటి వెంకటాచారి, వంగర శ్రీనివాస చారి, ఎర్రోజు మల్ల చారి, మురుముళ్ల బ్రహ్మచారి, వినుకొండ శ్రవణ్ చారి, అనంతోజు కృష్ణ చారి, చలకుర్తి విష్ణు చారి, శ్రీరామోజు గంగాధర్ చారి, తరుణ్, స్వర్ణ చారి, ప్రభాకరాచారి,రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

ఊడుతున్న పైకప్పు పెచ్చులు..ఆందోళనలో ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఊడుతున్న పైకప్పు పెచ్చులు ఊడిపడి ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందో అని ఆకార్యాలయం సిబ్బంది, ప్రజలు ఆందోళన చెందుతున్న ఘటన ఎడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మనకు కనబడుతుంది. 2001లో నిర్మించిన ఎంపీడీఓ కార్యాలయం 20 ఏండ్లలోనే పైకప్పు పెచ్చులు ఊడుతూ ఉంటే అటు కార్యాలయంకు వచ్చే ప్రజలు, కార్యా లయంలో పనిచేసే సిబ్బందిని భయభ్రాంతులకు గురవుతున్నారు.ఎంపీడిఓ కార్యాలయంలో సమావేశపు గదిలో ప్రతీ రోజు ఏదోఒక శాఖల సమీక్షలు, సమావేశాలు జరుగుతూనే ఉంటాయి. ఆ కార్యాలయంలోనే అందరూ హాజరై మీటింగ్ కొనసాగిస్తూ ఉంటారు.అంతేకాకుండా పలు సమస్యలపై ప్రజలు సైతం వస్తూ ఉంటారు. అలాంటి కార్యాలయంలో ఎక్కడో ఒక చోట పైకప్పు ఊడి కింద పడుతూ ఉంటుంది. గతంలో పలు మార్లు పైకప్పు ఊడి కింద పడిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదాలు తప్పాయి. శుక్రవారం ఉదయం కార్యాలయం లో బాత్రూంకు వెళ్ళే ప్రదేశంలో పై కప్పు కూలి కింద పడింది. అంతకుముందు కార్యాలయ సిబ్బంది బాత్రూం కు వెళ్ళి రాగా ఒక్కసారిగా పై కప్పు కూలి కప్పు ఇనుప ఊచలు బయట పడ్డాయి. ఎవరికీ ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోకపోవడంతో సిబ్బంది ఊపిరి పీల్చు కున్నారు.ఈనేపథ్యంలో పైకప్పు కూలి ఎప్పుడు, ఎక్కడ, ఎవరిపై పడుతుందోనని ఎంపీడిఓ కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఆందోళన చెందుతున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి భవన పైకప్పు మరమ్మతులు చేపడుతారో లేదో వేచి చూడాలి మరి.

రాజస్థాన్ బిజెపి సర్కారులో సంక్షోభం

రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ సారధ్యపు బిజెపి ప్రభుత్వంలో ఆరు నెలలకే తొలి భారీ సంక్షోభం నెలకొంది. రాష్ట్రంలోని బిజెపి సీనియర్ నేత , రాష్ట్ర వ్యవసాయ మంత్రి కిరోధి లాల్ మీనా శుక్రవారం సొంత పార్టీ ప్రభుత్వం తీరుపై ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న హౌసింగ్ పథకం పట్ల ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు ముఖ్యమంత్రి శర్మకు బహిరంగ లేఖ రాశారు. ఈ ప్రాజెక్టు వల్ల ఏకంగా రూ 1140 కోట్ల నష్టం వాటిల్లుతుందని, తప్పులతడకల ఈ ప్రాజెక్టును ఎందుకు చేపడుతున్నారని ఈ లేఖలో ఈ సీనియర్ మంత్రి తమ నేత అయిన సిఎంకు రాసిన లేఖలో ప్రశ్నించారు. కేబినెట్ సమిష్టి అనుమతి లేకుండా ఈ ప్రాజెక్టును ఎందుకు అమలు చేస్తున్నారని నిలదీసిన కిరోధి లాల్ , దీనిని వెంటనే నిలిపివేయాలని స్పష్టం చేశారు. సంబంధిత అనుమతుల ఫైలును వెంటనే వెనకకు తీసుకోవాలని సూచించారు. రాజస్థాన్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌ను బిజెపి మట్టి కరిపించింది. ఈ క్రమంలో భజన్‌లాల్ శర్మ సిఎంగా ప్రభుత్వం ఏర్పడింది. గాంధీనగర్‌లోని ఓల్డ్ ఎంఆర్ఇసి క్యాంపస్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టు వల్ల భారీ నష్టం జరుగుతుందని మంత్రి తెలిపారు. జిఎడి ఈ ప్రాజెక్టు పరిధిలో ఇప్పుడున్న భవనాలను కూలగొట్టడం, ఈ స్థానంలో బహుళ అంతస్తుల భవనాలను నిర్మించడానికి నిర్ణయించింది. ఇక్కడి భూమి విలువ, చదరపు గజం చొప్పున ఉన్న ధరలు, ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంలో 33 శాతం ఫ్లాట్లను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం వల్ల ఖజానాకు భారీ నష్టం వాటిల్లుతుందనే విషయం మీకు తెలుసా? అని సిఎంను ఈ మంత్రి నిలదీశారు. ఇంతకూ ఈ ప్రాజెక్టుకు మంత్రి మండలి అనుమతి లేదు. వ్యయానికి అయ్యే ప్రతిపాదనకు ఆర్థిక మంత్రిత్వశాఖ నుంచి కూడా సమ్మతి లేదని తెలిపారు. వెంటనే ప్రాజెక్టును నిలిపివేసి తీరాలని డిమాండ్ చేశారు. ఈ ఆరునెలల కాలంలోనే ఈ మంత్రి ఇంతకు ముందు పలుసార్లు రాష్ట్ర ప్రభుత్వ పనితీరును తప్పుపట్టారు. లోక్‌సభ ఎన్నికలు కీలక దశకు చేరుకుంటున్న నేపథ్యంలో సొంత ప్రభుత్వంపై సీనియర్ మంత్రి విరుచుకుపడటం, ప్రజలందరికి విదితం అయ్యేలా సిఎంకు లేఖ సంధించడంతో దీని పరిణామం రాజకీయంగా తీవ్రంగా ఉంటుందని భావిస్తున్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ బలీయంగానే ఉన్న దశలో బిజెపి ప్రభుత్వంలో తలెత్తిన ఈ పరిణామం పట్ల పార్టీ వర్గాలలో ఆందోళన వ్యక్తం అయింది.

విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని విద్యుత్ సిబ్బందికి ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరులోని గిద్ద అర్జునవాడ కు వెళ్లే దారిలో రోడ్ మధ్యలో విద్యుత్ స్తంభం ఉండటం వలన వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నట్లు ఆర్.టి.ఐ జిల్లా ప్రతినిధి గంగుల రవీందర్ విద్యుత్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఏడిఈ కిరణ్ చైతన్యకు స్తంభాన్ని తొలగించాలని వినతి పత్రం సమర్పించారు. ప్రమాదకరంగా ఉన్న ఆ స్తంభాన్ని వేరే చోట ఏర్పాటు చేయాలని కోరారు.

సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అనిల్‌ను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. హైదరాబాద్ నగరంలోని మాదాపూర్ లో గల ఓ హోటల్లో తెలంగాణ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరై కాంగ్రెస్ పార్టీ సైనికులను అభినందించారు. ఇందులో భాగంగా బోధన్ నియోజకవర్గంలో సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేపట్టినందుకు తనను ముఖ్య మంత్రి అభినందించడం జరిగిందని ఎన్.ఎస్.యు.ఐ. బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అనిల్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ విభాగం మన్నె సతీష్, మీడియా కమ్యూ కేషన్ వ్యవహారాలు టీపీసీసీ సామా రామ్మోహన్ రెడ్డి లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సోషల్ మీడియా కోఆర్డినేటర్‌ను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కీలకంగా వ్యవహరించిన సోషల్ మీడియా కోఆర్డినేటర్‌ల అభినందన సభలో జాజిరెడ్డిగూడెం మండల సోషల్ మీడియా కోఆర్డీ నేటర్ గంట జయంత్‌ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అభినందిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మరో మారు ప్రజలలోకి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాల గురించి ప్రజలకి సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్గించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని వారు అన్నారు.

సీరియల్ నటుడు చందు ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సీరియల్ నటుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం సీరియల్ నటుడు చంద్రకాంత్ అల్కాపురి కాలనీలో ఉంటున్నాడు. త్రినయినీ, రాధమ్మ కూతురు తదితర సీరియళ్లలో నటిస్తున్నాడు. చంద్రాకంత్ 2015లో శిల్పను ప్రేమ వివాహం చేసుకోగా వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. త్రినయినీ సీరియల్‌లో నటించిన కర్నాటకకు చెందిన పవిత్ర జయరాంతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఆరేళ్ల నుంచి ఇద్దరు కలిసి ఉంటున్నారు. మే,12వ తేదీన కర్నాటకకు వెళ్లిన పవిత్రా జయరాం తిరిగి హైదరాబాద్‌కు వస్తుండగా మహబూబ్‌నగర్ జిల్లా, భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శేరిపల్లి గ్రామం వద్ద కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో కుడివైపు నుంచి వనపర్తి నుంచి వస్తున్న ఆర్టిసి బస్సు పవిత్ర ప్రయాణిస్తున్న కారును ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన పవిత్ర సంఘటన స్థలంలోనే మృతిచెందింది. అదే కారులో ప్రయాణించిన చంద్రకాంత్‌ను ఆస్పత్రికి తరలించారు. తర్వాత అతడికి పవిత్ర మృతిచెందిన విషయం తెలిసింది. అప్పటి నుంచి తీవ్రంగా మనస్థాపం చెందిన చంద్రకాంత్ ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటన స్థలానికి చేరుకున్న నార్సింగి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 18-05-2024

రాష్ట్ర రాజకీయాలలో ఉత్కంఠ

(మొదటి పేజీ తరువాయి)..

అదర గొడుతూ ముందుకు సాగారన్న విషయం తెలిసిందే. నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ పదవిని ఆశించడం ఒక విషయమైతే, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన ఎమ్మెల్యేలతో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొంతమంది ఎమ్మెల్యేలతో కేరళ యాత్ర చేపట్టడంలో అంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో ఆగస్టు సంక్షోభం తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో పెనుమార్పులు చోటు చేసుకోవచ్చని రాజకీయ పరిశీలకుల అభిప్రాయపడుతున్నారు. అంతేగాక ఆ పార్టీలో నెలకొని ఉన్న అంతర్గత విభేదాలతో సతమత మౌతారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గతంలో చోటు చేసుకున్న ఆగస్టు సంక్షోభాలను ఒక్కసారి నెమరు వేసుకున్నట్లయితే తెలుగుదేశం పార్టీకి అప్పట్లో ఆగస్టు నెలలో చోటుచేసుకుంన్న సంక్షోభాలు గుర్తు కొస్తుంటాయి. 1984 ఆగస్టులో నాందేళ్ళ భాస్కరరావు సీఎం పదవిని కోల్పోయిన విషయం తెలిసిందే. 1995లో ఆగస్టులో చోటు చేసుకున్న సంక్షోభం కారణంగా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి సీఎం అయిన విషయం కూడ తెలిసిందే. 2000 సంవత్సరంలో బషీర్ బాగ్‌లో ఆందోళనకారులపై జరిపిన కాల్పుల కారణంగా 2004 ఆగస్టులో ఆయన అధికారం కోల్పోయిన విషయం తెలిసిందే. తెలుగుదేశం పార్టీ ఆగస్టు నెల సంక్షోభాలతో చరిత్రలో ఘోరమైన ఓటములను చవిచూసింది. ఆగస్టు నెలలోనే అని రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా 1956 నుండి 1983 వరకు ఉమ్మడి తెలంగాణ రాష్ట్రంలో ముగ్గురు ముఖ్యమంత్రులు మినహా మిగతా వారందరూ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ముఖ్యమంత్రు లేనని సేఫలాజిస్టులు తెలుపుతున్నారు. దశాబ్దాల పాటు ఉత్తర తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలకు చెందిన రెడ్డి సామాజిక వర్గాలకు చెందిన కాసు బ్రహ్మానంద రెడ్డి, నీలం సంజీవరెడ్డి, మర్రి చిన్నారెడ్డి, వైఎస్ రాజశేఖర్ రెడ్డిలే. రాష్ట్రానికి ముఖ్యమంత్రులయ్యారు. 1983 తదనంతరం కమ్మ వర్గానికి చెందిన వారితో పాటు సీపీఐ, సీపీఐ (ఎం) రాజకీయ పార్టీలకు చెందిన కమ్మ నాయకత్వం, రెడ్ల నాయకత్వమే తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో అధికారాన్ని చెలాయించారు. ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు 28 అక్టోబర్ 1965లో జన్మించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజకీయ నాయకుడిగా అంచెలు అంచెలుగా ఎదిగి తనకంటూ వ్యాపార సామ్రాజ్యాన్ని స్థాపించి 2014లో వైఎస్ఆర్‌సిపి టికెట్ పై ఖమ్మం నుండి ఎంపీగా గెలిచిన ఆయన 2018 లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2023 లో బీఆర్ఎస్ పార్టీలో చేరిన పొంగులేటి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. పొంగులేటి తనకు నచ్చని వారు ఎవరైనా ఉంటే వారు సొంత పార్టీ వారైనప్పటికీ వారిని ఇరుకునపెట్టే తత్వం పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిదని పలువురు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా ప్రస్తుత పరిస్థితులలో నెలకొని ఉన్న రాజకీయ స్థితిగతులను పరిశీలించినట్లయితే పొంగులేటి ఎమ్మెల్యేలు కేరళ (కొచ్చిన్) విమాన ప్రయాణం సరికొత్త వివాదాలకు తెరలేటపనున్నదా వేచి చూడాల్సిందే.

అన్ని జిల్లాల్లో ఫుడ్ ప్రాసెసింగ్

(మొదటి పేజీ తరువాయి)..

ఆదేశించామన్నారు.-రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే దృష్టి సారించిందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగం ద్వారా వచ్చే ఉపాధి అవకాశాలపైనా ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని, ఇదే అంశంపై అధికారులతో చర్చించామని , ఆహార శుద్ధి ఏర్పాట్లుపై దృష్టి సారించామని మంత్రి తుమ్మల నాగేశ్వరావు పేర్కొన్నారు.

వచ్చెనెల పిఎం కిసాన్ నిధులు విడుదల

(మొదటి పేజీ తరువాయి)..

నెల మొదటి వారంలో విడుదల చేయనున్నట్లు సమాచారం. అంతేకాకుండా ఈ సారి ఈకేవైసి పూర్తి చేసిన వారికి మాత్రమే పీఎం కిసాన్ డబ్బు అకౌంట్‌లో జమ అవుతుందని చెబుతున్నారు. అలాగే బ్యాంక్ ఖాతా కూడా ఆధార్‌తో లింక్ అయ్యి ఉండాలని సూచిస్తున్నారు. ఈ రెండు పనులు చేయకపోతే పీఎం కిసాన్ 17వ విడత డబ్బులు జమ కావని సమాచారం.ఈ పథకం కింద ఉన్న రైతులు వెంటనే ఈ- కేవైసీ పూర్తి చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

కెఎ పాల్‌పై కేసు నమోదు

ప్రజాశాంతి పార్టీ ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని చెప్పి ఆ పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్ రూ.50లక్షలు తీసుకున్నాడని ఓ వ్యక్తి పంజాగుట్ట పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశాడు. పోలీసుల కథనం ప్రకారం..రంగారెడ్డి జిల్లాకు చెందిన కిరణ్‌కుమార్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తనకు ఎల్‌బి నగర్ టికెట్ ఇస్తామని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్ చెప్పాడని తెలిపాడు. టికెట్ కేటాయించాలంటే ముందుగా రూ.50లక్షలు ఇవ్వాలని చెప్పాడని, దానికి అంగీకరించి ఆన్‌లైన్‌లో రూ.30లక్షలు, రూ.20లక్షల నగదు క్యాష్ రూపంలో పలు దఫాలుగా చెల్లించానని పేర్కొన్నాడు. కానీ తనకు టికెట్ ఇవ్వకుండా మోసం చేశాడని తెలిపాడు. తనను మోసం చేసిన కెఎ పాల్‌పై చర్యలు తీసుకోవాలని బాధితుడు పోలీసులను కోరాడు. ఫిర్యాదు తీసుకున్న పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు.

అకాల వర్షాలు... తడిసిన ధాన్యం

కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు పడుతున్న రైతులు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో గురువారం కురిసిన అకాల వర్షానికి వరి ధాన్యం కుప్పలు తడిసి ముద్దయ్యాయి. కొనుగోలు కేంద్రాల్లో రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం తడిసినా ఐకెపి సంఘాల బాధ్యులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇల్లంద మార్కెట్ లో రైతులకు అడుగడుగునా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒక పక్క రాత్రి కురిసిన వర్షానికి తడిసిన ధాన్యం మరోపక్క కాంటాలు ఆలస్యం చేయడం, మరోపక్క హమాలీలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. మ్యాచింగ్ ఉండి చాలా రోజుల క్రితం ధాన్యం మార్కెట్ కు తీసుకొచ్చిన పట్టించుకోవడం లేదన్నారు. కొన్ని ఐకేపీ సెంటర్లలలో ధాన్యం కాంటాలు పెట్టాలంటే రూ.2000 నుంచి రూ.3000 వేల వర కు డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు ఇచ్చిన వారివి పెడతామని, లేకుంటే లేదని తేల్చి చెప్పడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్కు వచ్చిన ధాన్యాలను, రైతుల వివరాలను వరుస క్రమంలో తీసుకొని వారికి నెంబర్లు కేటాయించాల్సి ఉండగా ఐకెపి నిర్వాహకులు కాంటాలు పెట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టాలి

స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ సెంటర్ లు ప్రారంభం

స్టిచ్చింగ్ సెంటర్ ప్రారంభించిన డిపిఎం భవాని

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

మహిళలు వివిధ కార్యక్రమాల ద్వారా ఆదాయ అభివృద్ధితో ఆర్థిక ప్రగతి సాధించాలని డిఆర్డిఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ భవాని అన్నారు. శుక్రవారం మండలంలోని ఇల్లందలో డిఆర్డిఓ కౌసల్యాదేవి ఆదేశానుసారం గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ సెంటర్ లను సందర్శించి ప్రారంభించారు. అలాగే మండలంలోని కొత్తపల్లి, చెన్నారం గ్రామాల్లో ఏపీఎం వేణు స్టిచ్చింగ్ సెంటర్ లను ప్రారంభించారు. అనంతరం డిపిఎం భవాని ఇల్లందలో గంగా గ్రామైక్య సంఘం నెలసరి సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని అన్నారు. అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఫుడ్ ప్రాసెసింగ్. పిఎం ఈజిపి, పీఎం ఎఫ్ఎంఈ, ఎస్విఈపి సిహెచ్ సి, ఎఫ్పిసి ఆర్థిక తోడ్పాటును అందించడం జరుగుతుందన్నారు. ఈ సదవకాశాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వేణు, సీసీలు గోలి కొమురయ్య, టి.రమేష్, స్వామి ఇల్లంద పంచాయతీ కార్యదర్శి రామారావు, గంగా గ్రామైక్య సంఘం ప్రతినిధులు భాను, బొంతల మౌనిక, మోడెం కవిత, ఎల్లమ్మ, సఫియా ఇల్లంద, కొత్తపెల్లి వివోఏలు ఆకుల స్రవంతి, కానూరి రమాదేవి, సరిత, కారోబార్ రాజు, చోటే మియా తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ శక్తి పీఠం శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కల్యాణ బ్రహ్మోత్సవానికి తరలిరండి

తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

వరంగల్ మహానగరంలోని సుప్రసిద్ధ దేవాలయం, తెలంగాణ శక్తిపీఠం శ్రీభద్రకాళీ ఆలయంలో ప్రతి సంవత్సరం జరిగే శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కల్యాణ బ్రహ్మోత్సవాలు మే 18వ తేదిన శనివారం తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ప్రపంచ నలుమూలల ఉన్న గౌడ కులస్తుల కుటుంబాల యోగ క్షేమాలను కోసం ఈ కల్యాణ బ్రహ్మోత్సవాలు ప్రతి ఏటా నిర్వహిస్తున్నామని యాదగిరి గౌడ్ అన్నారు. డోలోత్సవం (ఉంజల్ సేవ), సుగంధ పరిమళ ద్రవ్యము లతో నిత్యాహ్మికము, చతుస్థావా ర్చన, పుణ్యాహ నచనం, హోమం శ్రీ భద్రకాళీ అమ్మవారికి అంగరంగ వైభవంగా నిర్వహించబడును. కళ్యాణం అనంతరం భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని గౌడ కుల స్తులు, గౌడ నాయకులు, గౌడ ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, గౌడ కుల బంధవులు, గౌడ మేధావులు, గౌడ సోదర, సోదరీమణులు, శ్రేయోభిలాషులు అంద రూ అధిక సంఖ్యలో అమ్మవారి కళ్యాణ బ్రహ్మోత్సవానికి హాజరై, శ్రీ భద్రకాళీ అమ్మవారి ఆశీస్సులు పొందాలని గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ ఒక ప్రకటనలో కోరారు.

కడుపులో కొట్టి..కాలితో తన్నాడు

ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ సహాయకుడు బిభవ్ కుమార్ రాజ్యసభ ఎంపి స్వాతి మాలివాల్‌ను అనేక సార్లు తన్నారని, చెంపదెబ్బ కొట్టారని, సాయం కోసం ఆమె కేకలు పెట్టినా దాడి ఆపలేదని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. సోమవారం కేజ్రీవాల్ అధికార నివాసంలో మాలివాల్‌పై జరిగిన దౌర్జన్యానికి సంబంధించిన వివరాలు శుక్రవారం వెలుగులోకి వచ్చాయి. రాజ్యసభ ఎంపి మాలివాల్ ఈ కేసులో తన వాగ్మూలం నమోదు నిమిత్తం మేజిస్ట్రేట్ ముందు హాజరయ్యారు. ఢిల్లీ పోలీసలు గురువారం ఎఫ్ఐఆర్ నమోదు చేసి, కుమార్‌ను కేసులో నిందితునిగా చేర్చినట్లు అధికారులు వెల్లడించారు. సాయం కోసం మాలివాల్ అదేపనిగా 'కేకలు పెట్టారు' అని, కాని కుమార్ 'ఆగకుండా దాడి చేశారు' అని, ఆమెను ఛాతీపైన, కడుపుపైన, శరీరంలో దిగువ భాగాలపైన తన్నారని ఎఫ్ఐఆర్ తెలిపింది. కుమారు 'పదే పదే పూర్తి బలంతో' తనపై దాడి చేశారని, ఏడెనిమిది సార్లు చెంపదెబ్బ కొట్టారని మాలివాల్ తన ఫిర్యాదులో తెలిపారు. మాలివాల్ సోమవారం ఉదయం ఢిల్లీ సివిల్ లైన్స్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, ముఖ్యమంత్రి అధికార నివాసంలో కేజ్రీవాల్ వ్యక్తిగత సిబ్బంది ఒకరు తనపై దౌర్జన్యం చేశారని ఆరోపించారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066